ప్రజాశక్తి

Vol. 5, no. 7

(Aug. 16, 1944)

బెజవాడ, 1944

Record no. 683

Prajāśakti

Vol. 5, no. 7

(Aug. 16, 1944)

Bejavāḍa, 1944

Record no. 683

Regd. No. M. 4486 0-2-0

ప్రజాశక్తి

భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 6 సంచిక 7	: సంపాదకవర్గం : మద్దుకూరి చంద్రశేఖరరావు (సం) కంభంపాటి సత్యనారాయణ	★	పుచ్చలపల్లి సుందరయ్య తమ్మెల వెంకటరామయ్య చలసాని వాసుదేవరావు	బుధవారం 16-8-44

"మేము ఉభయులం కలిసి ప్రభుత్వాన్నెదుర్కొన గల్గుతాం"

— జిన్నా

ఆగస్టు 6 వ తేదీన లాహోరులో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో జనాబ్ జిన్నా గారిచ్చిన ప్రసంగం పూర్తి అయ్యాక, ప్రభుత్వం పెట్టబోయే కొత్త అటంకాలను గూర్చి కొందరు ప్రశ్న అడిగారు. వాటికి జిన్నా క్రింది విధంగా జవాబు చెప్పారు :

"నిజమే. మూడవపార్టీకూడా ఉన్నమాట నిజమే. రాజీ గూర్చి మేం చేసే ప్రయత్నాలను తప్పించుకొనలేని ప్రభుత్వానికి వచ్చింది; ఇకముందుకూడా ప్రయత్నిస్తుంది. కాని, దానిని మేమిప్పుడు పూర్తిగా తెలిసికోలేము. ఒకమాత్రం నాకు మనగోచరిస్తున్న చిరికలు గల్గించలేదు. నేను గాంధీజీని విమర్శించినా [illegible] నేనాయనతో చేయిచాచాను. కాని, గాంధీజీ కష్టకష్టాలను, మానసిక పాయాలను, అతిథులు. ఆవిషయం నాకు, ప్రపంచానికి కూడా తెలుసు. అట్టి విశ్వాసం నా యెడలకూడా మీకు ఉంటే, మా ఉభయుల మధ్య రాజీ జరక్కుండా ఎవరాపగలరు ? మూడో యే ఒకరి మాయోపాయాలకు లోబడినప్పటికీ, బ్రిటిష్ ప్రభుత్వపు ఆటలు సాగుతాయి, అట్టిది యికముందు జరగనీయకపోతే చాలదు. భగవంతుని దయ ఉంటే, మేం రాజీకి తప్పకుండా రాగలుగుతాం.

"....ప్రభుత్వం మా మధ్య జరుగబోయే రాజీ కొరకు వేచిఉండి కొని చూడలేదు. 'ఇదిగో ! అబ్బాయిలూ ! మీలో మీకు ఐక్యత కుదిరింది. అధికారాన్ని యిక మీరు తీసుకోవచ్చు', అని ప్రభుత్వం మాతో చెప్పడానికి కాచుకుకూర్చోలేదు. ఇతర అడ్డంకులనెన్నో సృష్టి పెడుతుంది. అయితే, మేము (కాంగ్రెసు - లీగ్) కలిసి ప్రభుత్వాన్ని ఎదుర్కొన గల్గుతాం. వారెంత అయిష్టంగా ఉన్నప్పటికీ, [illegible] తంగా వారి చేతుల్లోనుంచి అధికారాన్ని స్వాధీనం చేసుకోగల్గుతాం."

జాతీయైక్యతాసిద్ధికి ఆంధ్రలో ప్రజాసంరంభం

"కాంగ్రెసు వాదులయిన శ్రీయుతులు వేదాంతం వాసుదేవరావు, మనోహరరావు, బొద్దువల్లి సుబ్బయ్యగార్లు మసీదుకువెళ్లి మహమ్మదీయసోదరులతో కలసి గాంధీ-జిన్నా సమావేశం జయప్రదంకావాలని దైవప్రార్థన చేశారు" — బాపట్లనుంచి వచ్చిందీవార్త.

ఏనాటిదీవార్త? 1944 ఆగస్టునెల మొదటి వారంలోనిదేనా? లేక—1921 "ఖిలాఫత్" రోజులనాటి ఏ మధురస్వప్నమో స్మృతి పథాల్లోంచి తొంగిచూస్తున్నదా? ఏళ్ళతరబడి మనస్పర్ధలు, కలతలు, కల్లోలాలతో విసిగిపోయిన మనసుకు మహదానందం కలిగించగల ఈ వార్త ఈనాటిదే కాగలదా ?

నమ్మలేనంత తొందరగ దేశానికి మంచి రోజులురాగల అవకాశాలేర్పడ్డాయి. 1944 మే 6 వ గాంధీజీ తిరిగి మనలోకివచ్చారు. మరి కొద్దిరోజుల్లో, హిందూముస్లిం సమస్యా పరిష్కారానికి మార్గంచూపుతూ రాజాజీ ప్రతిపాదనలు వెలువడ్డాయి. ఈ ప్రతిపాదనలను ప్రాతిపదికగ తీసుకొని ఒడంబడిక కుదుర్చుకోడానికి చర్చలుజరుపుదామని, జులై 17 వ గాంధీజీ జిన్నాగారికి జాబురాశారు. ఇక కొద్ది రోజుల్లో నాయకులిద్దరూ కలుసుకోబోతున్నారు. దేశచరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమవుతూంది. 1921 ఖిలాఫత్ రోజుల్లో హిందూనాయకులు మసీదుల్లో ఉపన్యాసాలిచ్చేవారనీ, ముస్లింనాయకులు దేవాలయాల్లో ఉద్బోధలుగావించేవారనీ, ఏనాడో చిన్నప్పుడు కథల్లాగా-విన్నాం. హిందువులు, ముస్లింలు ఒకరికొకరు చేదోడు వాదోడుగా నిలిచి, స్వాతంత్ర్యరథాన్ని ముందుకు నడిపించారని విన్నాం. ఆ ఐక్యమత్యసంపద తిరిగి దేశానికి లభించగల అవకాశం గాంధీజీ కలిగించారు. దీనిని సఫలం చేయడానికి జిన్నా ముందుకొస్తున్నారు.

"ఆనంద మానందమాయెగా
మన గాంధీజీ విడుదలాయెగా"

అంటూ కొత్తపట్నం (గుంటూరుజిల్లా, ఒంగోలు తాలూకా) సమీపంలోని పల్లెపాలెం ప్రజలు కోలాట మాడుతూ తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. ఒంగోలు తాలూకా కరువు, కాటకాలకు గురిఅయిన తరుగు ప్రాంతం. జాతీయైక్యత కుదరడం అంటే, జాతీయ ప్రభుత్వాన్ని గుంజుకోడానికి తగినబలం చేకూరడమన్నమాట. జాతీయ ప్రభుత్వం అంటే కరువుకాటకాలను రూపుమాపగల దివ్యసాధనం. అందువల్లనే కరువుప్రాంతాల ప్రజలకు గాంధీజీ విడుదల, ఆ తరువాత జరిగిన సంఘటన, ఒకపండగలా ఉండటం సహజం. సత్తెనపల్లి, పల్నాడులలో ముస్లింలు ప్రత్యేకసభలు జరిపి, గాంధీ - జిన్నా సమావేశం జయప్రదంకావాలనే తమ తహతహను వెల్లడించారు. "రంజాన్ పండగలో చంద్రునికై ఎదురుచూచినట్లు, గాంధీ, జిన్నాల ఒడంబడిక కోసం ఎదురుచూస్తున్నామ"ని కరువుదాతలను గ్రహించిన ఒక ముస్లింవృద్ధు డన్నాడు.

ప్రజల ప్రోద్బలం అవసరం

'నాయకులు కలుసుకుంటున్నారుకదా - ఇకమనపని తీరిందన్నట్లు ప్రజలూరుకో కూడదు. గాంధీ - జిన్నాలు జరుపుతూన్న రాజీప్రయత్నాలకు అన్నివిధాల ప్రోద్బలమివ్వడం ప్రజల కనీసధర్మం. ప్రజలీ ధర్మాన్ని నెరవేర్చిననాడే నేడు మనదేశానికి లభించిన అపూర్వ అవకాశం ఫలించగలదు.' ఈదృష్టితో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం, విద్యార్థి సంఘం, కమ్యూనిస్టుపార్టీ ఆగస్టు 1 నుండి 7 వ తేదీవరకు రాష్ట్రమంతటా జాతీయైక్యతా వారాన్ని జరుపవలసిందనీ, గాంధీ-జిన్నాల రాజీప్రయత్నాలను పూర్తిగా బలపరచవలసిందనీ విజ్ఞప్తులు ప్రకటించాయి. ప్రజల హృదయాల్లో రేకెత్తిన ఆశలు, ఆకాంక్షలు [illegible] విజ్ఞప్తులు దోహదమిచ్చాయి. ఇదివరకెన్నడూ లేనంత ఉత్సాహ, ఉద్వేగాలతో ఈ జాతీయవార ఉత్సవాలు జరిగాయి.

ఒకే వేదికపై లీగు-కాంగ్రెసు

ఐకమత్యంతో దేశం నిత్యకళ్యాణం, పచ్చతోరణంగా ఉండే రోజులను ఆవారంలో రుచిచూడ గలిగాము.

ఉయ్యూరు (కృష్ణాజిల్లా) లో జాతీయ వారం సందర్భంలో కాంగ్రెసు - లీగు - ఎర్రజెండాలతో ఊరేగింపు జరిగింది. తరువాత జరిగిన సభకు ముస్లింలీగ్ ప్రముఖుడైన రంగూన్ సేట్ అధ్యక్షత వహించారు. స్థానిక కాంగ్రెసు ప్రముఖులు కొంచల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు ఉపన్యసించారు. ఇరువురి ఉపన్యాసాల్లోను ఒకేవిషయం ప్రస్ఫుటమయింది - ఐక్యతకై ఆకాంక్ష.

ఒంగోలు (గుంటూరు జిల్లా)లో కాంగ్రెసు యం. యల్. ఏ. అయిన శ్రీ పోతుల బుచ్చప్ప నాయుడుగారి అధ్యక్షతను సభ జరిగింది. స్థానిక కాంగ్రెసువాది శ్రీ చెరువు సుబ్రహ్మణ్యంగారు, గాంధీ - జిన్నా సమావేశం జయప్రదం కావాలని ప్రజల్లో ఉన్న తహతహను ప్రతిధ్వనించారు. ముస్లింలీగ్ తరఫున ఒక ముస్లిం ఉపాధ్యాయుడు లేచి, కాంగ్రెసు-లీగ్ జెండాలున్న బాడ్జిని చూపెడుతూ, ఐక్యతావసరాన్ని గురించి ఉద్వేగంతో ఉపన్యసించారు.

రేపల్లె, సత్తెనపల్లి, పల్నాడులలో ఈ ఐక్యతావార సందర్భంలోనే ముస్లింలు ప్రత్యేకసభలు జరిపారు. ఐక్యతావార ప్రచారకులను వాటి కాహ్వానించి ఉపన్యాసాలిప్పించారు.

కడపలో కాంగ్రెసు యం. యల్. ఏ. అయిన రామసుబ్బారెడ్డిగారు, ముస్లింలీగు ప్రముఖులయిన షా అలంఖాన్‌గారు, కమ్యూనిస్టు ప్రముఖులయిన నరసింహారెడ్డి, కిసాన్ సభ నాయకులయిన వరదారెడ్డిగారు - అంతా కలిసి గాంధీ-జిన్నా సమావేశం హిందూ ముస్లిం సమస్యను శాశ్వతంగా పరిష్కరించ గలదని ఆశిస్తూ ఒక ప్రకటన చేశారు.

ప్రజల ఉత్సాహం

అనేక సంవత్సరాలనుండి అదృశ్యమైపోయిన ఐక్యతా వాతావరణాన్ని ఉధృతంగా తిరిగి నెలకొల్పుతున్నాయి గాంధీ - జిన్నా రాజీ ప్రయత్నాలు. గాఢాంధకారాన్ని పారదోలుతూన్న అరుణ కిరణాలవి. ఆనందంతో ఉప్పొంగే హృదయాలతో, విందువేడుకలతో, ఈ సంకల్పాన్ని ఆమోదించారు ప్రజలు.

పాలకొల్లు (ప గోదావరి) లో ప్రజలు ప్రభాత ఫేరీ జరిపారు. ఊరేగింపుద్వారా ఐక్యతా సందేశాన్ని, నాయకుల ప్రయత్నాలను బలపరచవలసిన అవసరాన్ని, నలు దిక్కులా చాటారు.

బందరులో ఊరేగింపు జరిగింది 25 సైకిళ్ళపై యువకులు బారులుతీరి ముందు సాగారు. ఆవెనుక, ఐక్యతా చిహ్నంగా కాంగ్రెసు - లీగు ఎర్రజెండాలతో 200 మంది పాటలుపాడుతూ, నినాదాలిస్తూ ఊరేగారు. తరువాత జరిగిన సభలో కాంగ్రెసు ప్రముఖులు డాక్టరు పోతరాజు శోభనాచలపతిగారు, కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ ఉపన్యసించారు.

కాజ (కృష్ణా) లో కాంగ్రెసు - లీగు - ఎర్రజెండాలతో ఊరేగింపు జరిగింది. గ్రామ ముస్లింలీగ్‌వారు తమజెండాతోవచ్చి ఊరేగింపుతో కలిశారు.

7 వ తేదీనాడు గుడివాడ (కృష్ణా) చుట్టుప్రక్కల గ్రామాలన్నీ ఊరేగింపుల కోలాహలంతో మారుమ్రోగాయి. వెంట్రప్రగడ, ముదినేపల్లి, మొదలైన ఐదు ఫిర్కాలలో ఊరేగింపులు బయలుదేరాయి. గ్రామాలన్నిటిలోను ప్రచారంచేస్తూ వచ్చి గుడివాడలోని కమ్యూనిస్టుపార్టీ ఆఫీసువద్ద చేరాయి. సాయంత్రానికి ఆఫీసునుండి ఉత్తేజకరమైన ఊరేగింపు బయలుదేరింది. వెంట్రప్రగడ బ్యాండు మిలిటరీ వాయిద్యాలతో ముందుసాగింది. ఆవెనుక జాతీయైక్యతా ప్రబోధం గావిస్తున్నాయా అన్నట్లు రెపరెప లాడుతూ కాంగ్రెసు, లీగ్, ఎర్రజెండాలు. వాటినమసరించి 1000 మంది ప్రజలు, బారులుతీరినడిచారు. "గాంధీ - జిన్నా సమావేశం ఫలించాలి— కాంగ్రెసులీగు ఒడంబడిక కుదరాలి" [illegible] నినాదాలతో దిక్కులు పిక్కటిల్లాయి. ఊరేగింపు అనంతరం జరిగిన సభలో 4000 గొంతులు ఈ నినాదాన్నే మిన్నుముట్టించాయి. అధ్యక్షతవహించిన గద్దెలింగయ్య, [illegible] సుందరం, సంతూరి ప్రసాదరావుగార్లు ఈ నినాదంయొక్క సారాంశాన్ని వివరించారు.

రాజకీయ విభేదాలుంటేనేం —

కొల్లూరు (గుంటూరుజిల్లా)లో ఐక్యతావార సందర్భంలో జరిగిన సభలో ఉపన్యసిస్తూ, స్థానిక కాంగ్రెసు ప్రముఖులు మూర్తి వెంకటకృష్ణయ్యగారు ఇలా అన్నారు : "రాజకీయంగా ఎన్ని విభేదాలుంటేనేం — జాతీయైక్యతకోసం కలిసి పనిచేయాలి". పూడిబొట్ల ప్రభాకరశాస్త్రిగారు ఆ సభకు అధ్యక్షత వహిస్తూ గాంధి-జిన్నా సమావేశాన్ని నిష్ప్రయోజనం చేయాలని చూస్తున్న సంస్థలను, పత్రికలను ఖండించారు. కామ్రేడ్ మాధవాచారి, డాక్టరు తంగిరాల బ్రహ్మయ్యగారు కూడా ఉపన్యసించారు.

జాతీయైక్యతయొక్క ఆవశ్యకతను విస్మరించి, కాంగ్రెసు-లీగులు ఎవరికితోచినమార్గాన వారు పోవలసిన రోజులు గత రెండు సంవత్సరాలు. ఈ పోకడను విమర్శించి, ఐకమత్య నిర్మాణానికి తక్షణం పూనుకోవలసిన ఆవశ్యకతను చాటిన కమ్యూనిస్టుపార్టీ యీ రెండు పక్షాలవారి అనుమానాలకు, అపోహలకుగురి అయింది. కాని ప్రజాసామాన్యంలో ఐక్యతకై ఆకాంక్ష అణుగంటలేదు. ప్రజానాయకుడు గాంధీజీ నేడు తిరిగి ప్రజలమధ్యకు వచ్చారు. ప్రజల తహతహను గుర్తించారు. అన్నిసమస్యల పరిష్కారానికి జాతీయైక్యత అవసరమని గ్రహించారు. దానిని సాధించడానికి చొరవతీసుకొన్నారు. ప్రజలు ఉత్సాహంతో ఉప్పొంగి— "మహాత్మా నీకిదే మా అండ" అని ఎలుగెత్తిచాటారు. దీనితో అయోమయావస్థ అంతరించింది. దేశానికి క్షేమం చేకూర్చగల మార్గమేదో దేశభక్తులు గుర్తించారు. ఆమార్గాన్ననుసరించడానికి పార్టీ విభేదాలు అడ్డురావలసినవసరంలేదని చిత్తశుద్ధిగల దేశభక్తు లంగీకరించారు. లీగ్ - కాంగ్రెసు ప్రముఖులొకే వేదికమంది (మిగతా 2వ పేజీ)

★ సంపాదకీయం

మద్రాసు ప్రభుత్వ ధాన్య సేకరణ స్కీము

ధాన్య సేకరణను గూర్చి మద్రాసు ప్రభుత్వం యిటీవల ఒక కొత్త ఆర్డినెన్సు ప్రకటించింది. దాని ప్రకారం రాష్ట్రంలోని ఆహారపదార్థాల పంట అంతా మద్రాసు సివిల్ సప్లయిసు కమీషనరు అధీనంలో ఉండాలి. పైపంట కోయడానికి ఒక వారం రోజులు ముందు కోతలు ప్రారంభించబోతున్నామని ప్రతిరైతు జిల్లా ధాన్యం కొనుగోలు ఆఫీసరుకుగాని, అతనిచేత నియమించబడిన ప్రభుత్వోద్యోగికి గాని తెలియపర్చాలి. పండించిన పంటను యితరుల కెవరికీ అమ్మకుండా రైతే తన స్వాధీనంలో భద్రంగా ఉంచాలి. తన కుటుంబ ఖర్చులకు, వ్యవసాయ ఖర్చులకుగాను జిల్లా ధాన్యంకొనుగోలు ఆఫీసరు అనుమతించిన మొత్తాన్ని రైతువుంచుకొని, మిగతా అదనపు ధాన్యాన్నంతా జిల్లా ధాన్యం కొనుగోలు ఆఫీసరు ఆప్రాంతానికి నియమించిన వర్తకునికి అప్పటి ధాన్యం కంట్రోలు రేట్లకు అమ్మాలి. ప్రస్తుతం ఈ ఉత్తరువు మలబారు జిల్లాకు మాత్రమే వర్తింపచేయబడింది. త్వరలోనే రాష్ట్రమంతటికీ వర్తింప చేయవచ్చును.

ధరల కంట్రోలు, రేషనింగు విధానమును అమలుజరపడంతోపాటు మొత్తం ధాన్యపు స్టాకునంతా దొంగవ్యాపారస్థుల చేతుల్లో పడకుండా ప్రభుత్వ అధీనంకింద వుంచుకున్నప్పుడే ఆహారసమస్య జయప్రదంగా పరిష్కరించబడుతుంది; దొంగవ్యాపారం పూర్తిగా అరికట్టబడి కంట్రోలు రేట్లకు ప్రజలందరకు ధాన్యం లభిస్తుంది. ఈ ముఖ్య విషయాన్ని ప్రభుత్వం యెట్టకేలకు గ్రహించి ఆహారపదార్థాల పంటనంతను దొంగమార్కెట్టుకు పోనీయకుండా తన అధీనంక్రిందనే ఉంచుకోడానికి పూనుకున్నందుకు సంతోషం. ప్రధానమైన లోపాలు కొన్ని వున్నా, వాటిని తొలగించేందుకు ప్రజాహాత్రిధి తీసుకువస్తూ, ప్రభుత్వం ప్రకటించిన పై స్కీముకు తోడ్పడడం రైతులందరి కర్తవ్యం.

ఎంతమంచి స్కీము అయినా, దాన్ని అమలుజరపడంలో ప్రజల సహకారాన్ని సంపాదించకపోతే, అది కాగితంపై స్కీముగా మాత్రమే ఉంటుంది. దాని సదుద్దేశ్యాలు, ఆశయాలు యేమాత్రం యీడేరజాలవు. అందుచేత కొత్తగా ప్రకటించబడిన ధాన్యసేకరణ ఉత్తరువును అమలుజరిపేముందు దానిలోని ముఖ్యలోపాలను తొలగించి, రైతులందరి సహకారాన్ని పొందేందుకు ప్రభుత్వం పూనుకోవాలి. అప్పుడే పైఉత్తరువు జయప్రదంగా అమలు పరచబడుతుంది. ప్రభుత్వ ఉత్తరువులో యీక్రింది ముఖ్యలోపాలున్నాయి:

1. (అ) రైతు పండించిన పంటను యితరులకు అమ్మకుండా ప్రభుత్వానికే అమ్మాలనేది ఉత్తరువులో ప్రధానభాగం. ప్రభుత్వ కొనుగోలు ఆఫీసర్లు కొన్నప్పుడు మాత్రమే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోగల్గుతారు. పంటపండగనే వ్యవసాయ ఖర్చులకు, శిస్తులు చెల్లించుకోడానికి కొంతపంటను రైతులు సాధారణంగా అమ్మివేస్తు టారు. ఇప్పుడు ప్రభుత్వ ఉత్తరువు ప్రకారం రైతులు అలాచెంటనే అమ్ముకోడానికి వీలులేదు. అలాంటప్పుడు డబ్బు దొరక్క రైతులు చాల కష్టపడాల్సివస్తుంది. అందుచేత రైతులు తమ ధాన్యాన్ని అమ్ముతామని తెలియపర్చినప్పుడు ప్రభుత్వ కొనుగోలు ఆఫీసర్లుగాని, వారిచేత నియమించబడిన వర్తకులుగాని తప్పకకొనాలి.

(ఆ) ధరలవిషయం స్పష్టంగా ప్రకటించలేదు. పంటి నష్టయిచే నేటాధ్యత. ఫ్యాక్టరీకి ధాన్యాన్ని చేర్చే బాధ్యత రైతుపైపెట్టి, వాటికయ్యే ఖర్చులను అధికంగా రైతులనుండి వసూలుచేసి. రైతులకు సక్రమముగా వారి ధాన్యానికి రావలసిన ధరను రానివ్వకుండాను, మధ్యవర్తులకు హెచ్చులాభం మిగిలేటట్లు. యిప్పుడు ధరలు నిర్ణయింపబడ్డాయి. ఇక ముందు ఇలా జరగరాదు. రైతుకు తన గ్రామములోనే వడ్లబస్తా 1 కి రు. 11-0-0 లు గిట్టేటట్లు ధర నిర్ణయించాలి. అప్పుడే రైతులు తమ ధాన్యాన్నంతా ప్రభుత్వానికే అమ్మడానికి ముందుకువచ్చి, ధాన్యసేకరణ విధానమును జయప్రదమొనర్చుటకు హృదయపూర్వకంగా తోడ్పడడానికి అవకాశం ఉంటుంది.

2. రైతు కుటుంబఖర్చులకు, వ్యవసాయ ఖర్చులకు యెంతధాన్యాన్ని మిగల్చాలో నిర్ణయించడానికి జిల్లా ధాన్యం కొనుగోలు ఆఫీసరుకుగాని, అతనిచేత నియోగింపబడ్డ మరొక ప్రభుత్వోద్యోగికిగాని అధికారం యివ్వబడింది. కాని యిలా అస్పష్టంగా అధికారాన్ని యిస్తే దాన్ని దుర్వినియోగంచేసి రైతులను కష్టాలపాల్జేసే అవకాశం యెంతేని వుంటుంది. అందుచేత రైతుకుటుంబం, వ్యవసాయఖర్చులకు చాలనరిపోయే మొత్తమెంతో కొనుగోలు ఆఫీసర్ల నిర్ణయానికి వదిలివేయడానికిబదులు యింత అని స్పష్టీకరించడం ఉత్తమము. వ్యవసాయఖర్చులకు యెకరానికి 3 బస్తాలు. కుటుంబఖర్చులకు మనిషిఒక్కంటికి 7 బస్తాలు (పిల్లలకు ఒక్కొక్కరికి 3 బస్తాలు) చొప్పున ధాన్యాన్ని మినహాయించవలెను. మిగిలిన ధాన్యాన్ని మాత్రమే రైతునుండి తీసుకోవాలి. ధాన్యం కొనుగోలు ఆఫీసర్లు ప్రస్తుతం యీ సూత్రాన్ని అంగీకరించారు.

3. గ్రామఅవసరాలకు సరిపోయేంత పంటమాత్రమే పండిన సందర్భంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆగ్రామము బైటకు పంపకుండా వుంచాలి. దాన్ని అప్పుడే ప్రజలకు కంట్రోలురేట్లకు అమ్మించాలి. గ్రామఅవసరాలకంటె హెచ్చుపండినచోట్ల గ్రామఅవసరాలను దృష్టినందుంచుకొని, కొనుగోలుచేసిన ధాన్యాన్ని బైటకుపంపాలి. ఇచ్చట గూడ వ్యవసాయంమీద ఆధారపడని ప్రజలకు సంవత్సరం పొడుగునా ధాన్యాన్ని కంట్రోలు రేట్లకు అందజేసే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి.

4. ధాన్యసేకరణను జయప్రదం గావించాలంటే, ప్రజాసహకారాన్ని ప్రభుత్వం సంపాదించాల్సిన అవసరం వుంది. కాని పైఉత్తరువు ప్రకారం ధాన్యసేకరణ చేయడానికి ప్రభుత్వోద్యోగులపైనే పూర్తిగా ప్రభుత్వం ఆధారపడుతోంది. ప్రజల సహకారాన్ని పొందాల్సిన అవసరాన్ని గుర్తించుటే లేదు. ఈ ముఖ్యలోపాన్ని తొలగించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. ప్రతిగ్రామంలోను ధాన్యసేకరణను జయప్రదం గావించడానికి ప్రజాప్రతినిధులతో కూడిన ఒక కమిటీనివేసి, దాని సూచనలను, సలహాలను అనుసరించి ధాన్యం కొనుగోలు ఆఫీసర్లు ప్రవర్తించేటట్లు చేయాలి. గ్రామమున్సిఫ్, గ్రామ పంచాయతీబోర్డు వున్నచోట్ల దాని ప్రెసిడెంటు, రైతులప్రతినిధి-యీ ముగ్గురుతో పైకమిటీని యేర్పరచాలి. గ్రామ పంచాయతీ లేనిచోట్ల దానిప్రతినిధిస్థానే మరొక రైతుప్రతినిధిని తీసుకోవాలి.

ఈ సూచనలను ప్రభుత్వం అంగీకరించి ధాన్యసేకరణ ఉత్తరువులోని ముఖ్య లోపాలను తొలగించాలి. ధాన్యసేకరణలో అనవసరచిక్కులు రైతులు పడకుండా వున్నప్పుడే రైతుల హృదయపూర్వకమైన సహకారాన్ని ప్రభుత్వం సంపాదించడానికి వీలుంటుంది. ప్రభుత్వం కొత్త ధాన్యసేకరణ ఉత్తరువును అమలుజరిపేటప్పుడు పై యిబ్బందులు లేకుండా తొలగించేందుకు రైతులు యిప్పటినుండే ఐక్య కంఠముతో ఆందోళనగావించాలి.

(1వ పేజీ తరువాత) ప్రజల ముద్రోధించడం చూచాం. ఇంకా అనేక ప్రాంతాల్లో ఈ ఐక్యతావార కార్యక్రమానికి కాంగ్రెసువాదులు, లీగ్‌వారు తోడ్పడ్డారు.

వితదవోలు (పశ్చిమగోదావరి) లో 7వ తేదీన జరిగిన సభకు కాంగ్రెసువాదులందరూ వచ్చారు. శ్రీ వితాల పురుషోత్తంగారు అధ్యక్షత వహించారు. గాంధీజీ సూచనలను బలపరుస్తూ, ఇతర నాయకుల విడుదల ఆవశ్యకతను వివరిస్తూ, సుప్రసిద్ధ కాంగ్రెసువాది కల్లాప్రగడ ప్రకాశరాయుడుగారు ఉపన్యసించారు. కమ్యూనిస్టు ప్రముఖులుకూడా మాట్లాడారు. ముస్లిం అంజుమాన్ సంఘంవారు ప్రత్యేకంగా సభజరిపి, రాజీప్రయత్నాలను బలపరిచారు.

తాడేపల్లిగూడెం తాలూకా, దండగర ప్రాంతాల్లో కాంగ్రెసువాదులు, కమ్యూనిస్టులు, రైతువర్కర్లు - అంతా కలసి ఒకదళంగా ఏర్పడి, ఊళ్ళలో ప్రచారం చేశారు.

కోపల్లె (ప. గోదావరి) లో కాంగ్రెసువాదులు సమావేశమయిన సభలో కామ్రేడ్ పరకాల పట్టాభిరామారావు గాంధీజీ సూచనలను వివరించి చెప్పారు.

విద్యార్థి సంఘాల ఐక్యత

జాతీయైక్యతా వారంలో మొదటిరోజు (ఆగస్టు 1) తిలక్ వర్ధంతి దినం. ఆనాడు కాకినాడలో విద్యార్థిసంఘ, విద్యార్థి కాంగ్రెసు సభ్యులు కలిసి సమావేశమయ్యారు. దేశంలో హిందువులను, ముస్లింలను, ప్రముఖపక్షాలను ఐక్యపరుస్తున్న నేటి రాజకీయ సంఘటనల ప్రభావం విద్యార్థిరంగంలో కూడా కనపించడం సహజం. ఐకమత్యంయొక్క ప్రాముఖ్యాన్ని విద్యార్థి దేశభక్తులు గుర్తిస్తున్నారు. ఐక్య కంఠంతో గాంధీజీ సూచనలను బలపరిచారు.

హిందూ - ముస్లిం ఏక్‌హో

ఆగస్టు 1 నుండి 7వ తేదీవరకు ఆంధ్ర రాష్ట్రం నలుమూలల మారుమోగింది "హిందూ - ముస్లిం ఏక్‌హో" అను పవిత్ర నినాదం. దుగ్గిరాల (గుంటూరు జిల్లా) లో శ్రీ నన్నపనేని శ్రీరాములుగారన్నట్లు "బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పునాదిని కదిల్చే ప్రజాశక్తి" ఐక్యతా శక్తిని గాంధీ జిన్నా సమావేశం సృష్టించగలదు. "భారతదేశ క్షేమంకోసం రాజీకుదుర్చుకోగల బుద్ధిబలాన్ని భగవంతుడునాకు, జిన్నా గారికి ప్రసాదించగలందులకై మీరు ప్రార్థించండి"-అని మహాత్ముడు 9వ తేదీని భారతప్రజల్ని కోరాడు. ఏనాడు బ్రిటీషు హిందూ-ముస్లిం సమస్య భారతజాతి కొక మునలంలా పరిణమించిందో, ఆనాటినుంచి ఈ ప్రార్థన కోటానకోట్ల భారతీయుల హృదయాల్లో ఉంది. నేడా మునలం తొలగిపోయి, శాంతిసౌఖ్యాలు చేకూరే అవకాశం ఏర్పడేవరికి. దేశం నలుమూలల ఈ ప్రార్థన ఐక్యతాగానంగా పైకుబికింది. మహాత్ముని వాంఛ అడక్కముందే నెరవేరింది.

ఈ క్రింది గ్రామాలలో కూడా ఆగస్టు 1 మొదలు 7వరకు ఐక్యతావారం జరిగింది:

అనకాపల్లి - చుట్టుప్రక్కల గ్రామాలు.

తూర్పుగోదావరి : రామచంద్రపురం తాలూకాలో 17 గ్రామాలు. పిఠాపురం తాలూకాలో 5 గ్రామాలు.

పశ్చిమగోదావరి : పెనుగొండ పెంటలో 13; భీమవరం తాలూకాలో 27; తణుకు తాలూకాలో 4 గ్రామాల్లోను, పాలకొల్లు, నరసాపురాల్లోను జరిగాయి.

కృష్ణాజిల్లా : బందరు తాలూకాలో 22; నూజివీడు తాలూకాలో 7; గన్నవరం తాలూకాలో 77; కైకలూరు తాలూకాలో 33; తిరువూరు తాలూకాలో 12; గుడివాడ తాలూకాలో 10; బెజవాడ తాలూకాలో 28; దివి తాలూకాలో 20; నందిగామ తాలూకాలో 11; మునగాల పరగణలో 20 గ్రామాల్లో జరిగింది.

గుంటూరు జిల్లా : బాపట్ల, రేపల్లె, సత్తెనపల్లి, ఒంగోలు, పల్నాడు, గుంటూరు, తెనాలి తాలూకాల్లో 90 దళాలు ప్రచారం చేశాయి. మొత్తం 200 గ్రామాల్లో ఉత్సవాలు జరిగాయి. కడపజిల్లాలో 4 సభలు, కర్నూలుజిల్లాలో వెలుగోడులోను, కంభం తాలూకాలో 30 గ్రామాల్లోను, జరిగాయి. చిత్తూరుజిల్లాలో మదనపల్లిలో జరిగింది.

ఆగస్టు 9

మహాత్ముని ఆదేశానుసారం ఆగస్టు 9 రాజీప్రయత్నాల సఫలతకోసం ప్రార్థనదినంగా అనేకప్రాంతాల్లో జరుపబడింది.

ఈ దినం జరపవలసిందని బందరులో పట్టణ కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు శ్రీ కాశీనాధుని పూర్ణమల్లికార్జునుడుగారు, పట్టణ ముస్లింలీగు కమిటీ అధ్యక్షులు డాక్టరు [illegible] ఇమాం సాహెబ్‌గారుకలిసి విజ్ఞప్తి చేశారు. అందుకై సాయంత్రం జరిగిన సమావేశానికి అన్ని పక్షాలవారు 400 మంది వచ్చారు. పట్టణ లీగ్ కార్యదర్శి 'వయీం' గారు అధ్యక్షత వహించారు. ప్రార్థనల అనంతరం అధ్యక్షులు ఉపన్యసిస్తూ, నాయకులమధ్య ఐక్యతతోపాటు ప్రజల్లో కూడ సుస్థిరఐకమత్యం ఏర్పడాలని ఉద్బోధించారు.

సత్తెనపల్లి (గుంటూరుజిల్లా)లో ఈసందర్భంలో జరిగిన సభలో కాంగ్రెసువాది డాక్టరు శ్రీనివాసాచారిగారు, ముస్లిం మౌల్వీ మీర్ హుసనుల్లాగారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రముఖులు కాట్రపాటి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు.

తిరువూరు తాలూకా (కృష్ణా) గంపలగూడెంలో ప్రార్థనసభకు షేక్‌హుస్సేన్‌సాహెబ్ అధ్యక్షత వహించారు. హిందువులు, ముస్లింలు ఐక్యతకు పాటుపడాలని ఉద్బోధించారు.

తిరువూరులో జరిగిన సభకు కాంగ్రెసు ప్రముఖులు శ్రీ మురుకుట్ల వెంకటప్పయ్యగారు అధ్యక్షతవహించారు. ముస్లింలు-హిందువులు సభకువచ్చారు. షేక్ హమాంసాహెబ్ గారు, స్థానిక కమ్యూనిస్టు ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు ఉపన్యసించారు. "హిందువులకు స్వాతంత్ర్యంలభిస్తేనే ముస్లింలకుకూడా స్వేచ్ఛ, పాకిస్తాన్ లభించగలవని ప్రకటించడంలో జిన్నాగారి సుహృద్భావం వెల్లడి అవుతూందని. వారిలో గొప్పమార్పు వచ్చిందని అధ్యక్షులు అన్నారు.

ఉయ్యూరు (కృష్ణా) లో కాంగ్రెసువాది కొలవల వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు, లీగు సభ్యుడు రంగూన్ సేట్‌గారు కలిసి ఆనాటి కార్యక్రమాన్ని ఉత్తేజకరంగా జరిపారు.

రాజమండ్రిలో ఆగస్టు 9 జరపకూడదని పోలీసులు నిషేధించారు. వెంటనే ఏలాంటి సంకోచాలు లేకుండా కాంగ్రెసువాదులూ, విద్యార్థులు, కమ్యూనిస్టులు అంతాకలసి పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులో సమావేశమయి, ప్రార్థనలు జరిపారు.

ఈ విధంగా హిందూ, ముస్లిం భేదం లేకుండా, లీగు, కాంగ్రెసు, కమ్యూనిస్టు విభేదాలను పాటించకుండా - అందరూ ఆగస్టు 9న ప్రార్థన దినంగా జరిపారు.

పోలండులో గెరిల్లా యోధుల సాహస చరిత్ర

●

[వార్సాగుమ్మంలో రెడ్‌ఆర్మీ పోరాడుతోంది. సోవియట్ యూనియన్‌లో ఏర్పడిన పోలిష్ దేశభక్తుల సైన్యం, పోలండ్‌లో రహస్యంగా గెరిల్లా ఉద్యమాలను ఐక్యపరచిన నేషనల్ కౌన్సిల్, ఏకమై, పోలిష్‌జాతీయ స్వతంత్రకమిటీగా ఏర్పడ్డాయి. ఈ స్వతంత్రకమిటీయే భవిష్యత్ పోలండ్‌ను నిర్మించబోతున్నది. ఇట్టి సమయంలో, నేషనల్‌కౌన్సిల్ ప్రతినిధి ఒకరు "టి" అనే పేరుతో, సుప్రసిద్ధ సోవియట్ పత్రిక "యుద్ధం; కార్మికవర్గం" అనేపత్రికలో వ్రాసిన యీ క్రిందివ్యాసం పాఠకులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశించుచున్నాం.]

హిట్లరు పోలండుపై 1939 సెప్టెంబరు దండెత్తాడు. ఆదండయాత్రతో పోలండు ప్రభుత్వంలోని కుళ్ళంతా బయటపడింది. పోలిషు ప్రభుత్వం జర్మనీతో యుద్ధానికి సిద్ధంగావుండివుండలేదు, ఆధునిక యుద్ధపరికరాలు నున్నా, ఆధునిక యుద్ధపద్ధతులనలే తెలియవు. సైన్యాధిపతుల మనస్సులలో అన్నీ బూజుపట్టిన పాత సైనిక సిద్ధాంతాలే.

పై అధికారులు పిరికిపందలు

పరీక్షాసమయం వచ్చేసరికి అనేక పోలిష్ సైన్యాధికారులు పిరికిపందలలాగా పనిచేశారు. సైన్యంను వదలి మోటార్లమీదనో, విమానం సహాయంతోనో పారిపోయారు. సర్వ సైన్యాధిపతి రిడ్జ్‌స్మిగ్లీ యుద్ధమంత్రి కాస్పెన్ జకీ, సైనికశాఖనాయకుడు స్టాచివిక్, కాళ్ళకు బుద్ధిచెప్పిన వారిలో ప్రముఖులు.

కాని మామూలు సైనికులు, కొందరు సైనికోద్యోగులు, మరికొందరు కమాండర్లు శత్రువు నెదిరించి, వీరోచితంగా పోరాడారు. 1939 సంవత్సరాంతంలోను, 1940 సంవత్సరారంభంలోను, పోలిష సైనికులతోగూడిన గెరిల్లాలు, పశ్చిమదిశలో మిత్రసైన్యాలుగెలుస్తా యనే ఆశతో తమ శక్తికొలదీ పోరాడారు.

యుద్ధానికి పూర్వం, ఒక సైనికోద్యోగి పోలిష్ సైన్యం వెనకబడి వుందని విమర్శించినందుకు జైలుశిక్ష అనుభవించవలసివచ్చింది. అతడే పైగెరిల్లా దళాలలో ఒకదానికి "మేజర్ కుబాలా" అనే పేరుతో నాయకత్వం వహించి పోరాడాడు. అతడు తర్వాత గెరిల్లా పై మానికోద్యోగిగా తయారయ్యాడు. ఇలాంటివారే ఎందరో పోలండు ఓడిపోయినా లెక్కచేయక గెరిల్లా యుద్ధాలు సాగించారు.

కాని, 1940 జూన్ లో ఫ్రాంసు అపజయంతో, పోలండుకు విముక్తి త్వరలో కల్గుతుందనే ఆశ నశించింది. అయినా పోలిష్ ప్రజలు శత్రువును ప్రతిఘటించడంమానలేదు.

జర్మన్ల క్రూరకృత్యాలు

జర్మన్లు ప్రజల్ని వేటాడసాగారు. జనాల్లలో పట్టుకొని కాల్చి, వీధులలో వ్రేలాడగట్టారు. మరికొందరిని కాన్సెంట్రేషను క్యాంపులలో పడవేశారు. జైళ్ళలోను, క్యాంపులలోను పోలిష్ వీరులను చంపి వారి బంధువులకు ఉత్తరాలు వ్రాసేవారు. జర్మన్లు ఇదంతా చేసింది పోలిషుప్రజలలో భీతికల్గించి, వారిలో పిరికిమందు చల్లాలని. ఇంతేగాక 1941 ప్రారంభంలో పోలండులో ఎడతెగని ప్రవాహంలాగా జర్మనుసైన్యాలు వచ్చి పడుతున్నాయి.

ఇట్టి పరిస్థితులలో తాత్కాలికంగా గెరిల్లా పోరాటంతగ్గిపోయింది. అక్కడక్కడవిధ్వంసకచర్యలు, తిరుగుబాట్లు ఉన్నా, అవన్నీ ఒక ఉద్యమరూపం దాల్చలేదు.

అభివృద్ధినిరోధకముఠా

హిట్లరు దండయాత్రాసమయంలో కుక్కినపేనల్లా పడివుండిన అభివృద్ధినిరోధకముఠా, క్రమంగా తలయెత్తింది. పోలండులో రెండు సైనిక సంఘాలను "సానాక్‌జా" అనే అభివృద్ధివిరోధకముఠా నడుపుతుండేది. 1941 జూన్ 22వ తేదీన సోవియటుపై జర్మనీ దండెత్తగానే, లండన్‌లోని పోలిష్ ప్రభుత్వం క్రింద పనిచేస్తూఉన్న ఈ "సానాక్‌జా"ముఠా ఏమన్నదో చూడండి. "మన శత్రువులిద్దరూ (జర్మనీ - సోవియటుయూనియన్) తూర్పు రంగంలో కొట్టుకొంటున్నారు. మనం చిత్ర బిగుసుకొని కూచుని వేచివుందాం."

ఈ ముఠాకు లండన్‌లోని పోలిష్ కాందిశీక ప్రభుత్వం డబ్బు, ఆయుధాలు పంపింది; మెదలకుండా కూచోమని సూచనలిచ్చింది. పోలిష్‌ప్రజల సాయుధపోరాటం వృద్ధికాకుండా చేయాలని దీని ప్రయత్నం. పోలిండుగనే సోవియటుకుకూడా పడుతుందనివిష ప్రచారం చేయసాగారు.

1941 అగస్టులో సికోర్‌స్కీ (అప్పటి పోలిష్ ప్రధాని) సోవియట్‌తో ఒడంబడిక చేసికొన్నారు. ప్రజలంతా రెడ్‌ఆర్మీతోపాటు తాముగూడ జర్మనీపై దెబ్బ తీయవచ్చని ఉత్సాహపడ్డారు. కాని పోలిష్ అభివృద్ధినిరోధక ముఠా ఇదంతా "రాజకీయపు ఎత్తు" గాని నిజమైన స్నేహంకాదన్నారు. పోలిష్‌ప్రజలు తమకుసోవియటుశత్రువనే ప్రచారంతో ప్రజలు విసుగెత్తిపోయారు. ప్రజాపోరాటాన్ని పోలిష్‌ప్రభుత్వం విరోధించడం విసుగుపుట్టించింది. 1941 డిసెంబరులో మాస్కోవద్ద జర్మనులు ఓడిపోవడంతో, దీనితో తిరిగి పోలిష్‌ప్రజల ఉత్సాహం ఇనుమడించింది. జర్మన్లపై సాయుధపోరాటం సాగించాలని తలచారు.

ప్రజా స్వామ్య శక్తులు

ఈలోగా ప్రజాస్వామ్యశక్తులు విజృంభించాయి. రైతుల సైనికదళాలేర్పడ్డాయి. ప్రజాసైన్యం, స్వాతంత్ర్య సమితి అనేపేరులతో నూతన సంఘాలు బయలుదేరాయి. దేశమంతటా గెరిల్లా దళాలు తలయెత్తాయి. 1942ఫిబ్రవరిలో పీడలికీలోను, లుబ్లిన్‌లోను, గెరిల్లాదళాలు యుద్ధంచేశాయి.

"పీపుల్సుగార్డ్" అనే పేరుతో పోలిష్ కార్మికవర్గం సాయుధదళాలను ఏర్పరించింది. గెరిల్లాపద్ధతులను యువకులకు నేర్పడానికి వార్సా సమీపంలో ఒక స్కూలుకూడ నడుపబడింది.

అప్పుడుమాకుఆయుధాలుదొరకడంకష్టంగా ఉండేది. ఎంతో కష్టంమీద 20 మందితో వున్న మొదటిదళానికి సంపూర్ణంగా ఆయుధాలిచ్చి, 1942 మే 8వ తేదీన పంపాం. ఆనాటి నుండి వరుసవరుసగా గెరిల్లాదళాలు జర్మన్లపై యుద్ధాలు సాగించుతూ వచ్చాయి.

కాందిశీకప్రభుత్వ వైఖరి

లండన్‌లోవున్న కాందిశీక ప్రభుత్వము, దాని తరఫున రహస్యంగా పోలండులో వెలువడుతున్న పత్రికలూ, ప్రజలు తొందరపడరాదని, వేచివుండాలని హెచ్చరిస్తూ వచ్చాయి. యుగోస్లావియా, సోవియట్ యూనియన్‌లలోవలె పరిస్థితులు అనుకూలంగా లేవని అన్నాయి. జర్మనీవారు పగతీర్చుకుంటారని బెదురు పెట్టాయి.

దీనిఫలితంగా గెరిల్లాఉద్యమం కొంత కుంటుపడింది. కాని పోలిష్‌ప్రజలు, సైనికులు కాందిశీక ప్రభుత్వాభిప్రాయంతో ఏకీభవించలేదు. కాందిశీక ప్రభుత్వం, గెరిల్లా ఉద్యమాన్ని ప్రజలకుదూరంచేయాలనితలంచింది. కాని విఫలమయింది.

గెరిల్లాలు ధైర్యసాహసాలు ప్రదర్శించి పోలిష్‌ప్రజల కష్టాలను తొలగించారు. రైతులను జర్మన్లు దోచినప్పుడు గెరిల్లాలు అడ్డుపడ్డారు. ధాన్యసేకరణ కేంద్రాలను ముట్టడించారు. ఖైదీలనువిడిపించారు. రైలుమార్గాలను భగ్నం చేశారు.

పోలిష్‌ప్రజలకు సోవియట్ ప్రజలమీద సానుభూతి హెచ్చింది. వారి వీరకృత్యాలను అనుసరించ సాగారు. సోవియట్ సైనికులు జర్మన్లనుండి తప్పించుకు వచ్చినప్పుడు తమకున్న కొద్ది సౌకర్యాలనుకూడ వారికొరకు త్యాగంచేసి, వారిని జర్మన్ల బారి పడకుండా రక్షించారు. పోలండు విముక్తికి రెడ్‌ఆర్మీ మీద ఎక్కువగా ఆశపెట్టుకొన్నారు.

గెరిల్లా ఉద్యమాన్ని నాశనం చేయడానికి జర్మన్లు తీవ్రచర్యలకు పూనుకొన్నారు. అరెస్టుచేసిన వ్యక్తులను ఉరిదీసి, వీధులలో వ్రేలాడగట్టారు. శవాలను అక్కడనుండి కదల్చనీయలేదు. 1942 అక్టోబరులో రహస్య ఉద్యమ నాయకుల్ని 50 మందిని వార్సాలో ఉరిదీసి వ్రేలాడగట్టారు. పోలిష్‌దేశభక్తులు (పీపుల్సుగార్డు) దానికి ప్రతిక్రియ జరిపారు. వార్సాలో అనేకచోట్ల జర్మను మిలిటరీ వ్యక్తులున్న ప్రదేశాలపై, జర్మను వార్తా పత్రికా కార్యాలయాలపై, దాడిసల్పారు. ఈ దెబ్బతో అనేకమంది జర్మనుఆఫీసర్లుహతమయ్యారు.

గెరిల్లాల విజయం

ఈకార్యాలన్నీ చేసింది కొద్దిమందే. వారికి ఆయుధాలుకూడా చాలినన్ని లేవు. అయినా, ఈ సాహసకృత్యాలతో దేశమంతా వీరిపై సానుభూతి చూపింది. జర్మన్లు వార్సాలో శవాలను వ్రేలాడగట్టడానికి యిక సాహసించలేదు. కాని పౌరులపై 10 లక్షల నాణాలజరిమానాగా(ప్యూనిటివ్‌పన్ను)వేశారు. గెరిల్లాలు జర్మను బ్యాంకులపైబడి 20 లక్షల నాణాలను దోచారు. ఈ దెబ్బతో జర్మన్లు తిరిగి పన్ను వేయలేదు. ఇలా ఒక్క వార్సాలోనేగాక, రాడం, క్రాకో, లుబ్లిన్, లాడ్జ్ మొదలైన పట్టణాలలోకూడా జరిగింది. వివిధ గెరిల్లాదళాలు "పీపుల్సుగార్డు"లో ఒక్కటయ్యాయి. 1942 మే నుండి, ఈ గెరిల్లాసంస్థ తమ వీరకృత్యాలను గురించి సక్రమమైన ప్రకటనలుకూడా ప్రకటించసాగింది.

1943 జనవరిలో లూబెల్‌కు దక్షిణప్రాంతంలో రైతుల కండగా గెరిల్లా దళాలు నిలిచి పోరాడాయి. అక్కడ రైతులను జర్మన్లు ఇండ్లనుండి, పొలాల నుండి, వెళ్ళగొట్టితే రైతులు తిరుగబడ్డారు. 1943 మార్చి-ఏప్రిల్ మాసాలలో ఈ జిల్లాలో కూడా ఒక జర్మను మోటారుగాని, రైలుగాని ప్రయాణం చేయడానికి సాహసించలేదు.

సొస్నకోవిస్కీ

సోవియట్ యుద్ధరంగంలో 1943 మే లో తాత్కాలికంగాయుద్ధంమందగించింది. అప్పుడు జర్మన్లు 4 దినాలలోనే పోలండును జయించి, గెరిల్లా ఉద్యమాన్ని అణచ ప్రయత్నించారు. అంతేగాక స్వాతంత్ర్య ఉద్యమకర్తలలో చీలికలు కల్గించడానికి 'కాటిన్' కథ అల్లారు. (కాటిన్ అనేచోట పోలిష్ సైనికులను చంపి, అది సోవియట్ చేసిందని ప్రచురించారు.) లండన్‌లో పోలిష్ ప్రభుత్వం చేతిలో ఉన్నపత్రికలూ, జర్మను పత్రికలూ, సోవియట్‌పై పెద్ద దుష్ప్రచారం లేవదీశాయి. దీనితోపాటు యూదులపై వేట ప్రారంభమయింది.

పోలండులో రహస్యంగా పోరాడే ఒక ముఠాపేరు "సాయుధపోరాటసమితి." [illegible] జనరల్ అయిన క్రిందకు సొస్నొకోవిస్కీ [illegible] పత్యంలభించింది. సైనికులలో [illegible] సభ్యులలో అసంతృప్తిహెచ్చింది. [illegible] ఎందుకు పోరాడనీయరు! అనివారు [illegible] సాగారు. సికోర్‌స్కీ చనిపోయి సొస్నొకోవిస్కీ పోలిష్‌సైన్యాధిపతిఅయాడు. ఇతడు 19[illegible] పోలండు పరాజయానికి కారణభూతుల ఒకడని అందరికీ తెలుసు. అందుచే [illegible] రహస్యసైన్యాధిపతులు "సొస్నకోవిస్కీని [illegible] పోలండు రాడియం" అనసాగారు. సొస్నకోవిస్కీ లండన్‌లోనే ఉంటున్నారు. సాధారణ సైనికులలోని అసంతృప్తిని తొలగించడానికి "మితంగా పోరాడండి" అని లండన్‌లోని కాందిశీక ప్రభుత్వం ఆజ్ఞాపించింది. జర్మను రాకపోకలు భగ్నంచేయవద్దంది. అలాచేస్తే సోవియట్‌యూనియన్‌కుసహాయం చేయడమవుతుందట!

తిరిగి ఘోరకృత్యాలు

జర్మన్‌లు గెరిల్లా ఉద్యమాన్ని అణచలేక తిరిగి ఘోరకృత్యాలకు పూనుకున్నారు. వార్సాలోని పావియాక్ జైలులో వివిధ పార్టీలకు చెందిన రహస్యమిలిటరీ ఉద్యమసభ్యులను 500 మందిని ఉరిదీశారు. దేశమంతటా ఇట్టి ఘాతుకకృత్యాలే జరిగాయి.

"పగతీర్చుకోండి" అని నినాదమిస్తూ "పీపుల్సుగార్డు" నాయకత్వాన రహస్య ప్రజాస్వామ్యపక్షాలన్నీ యుద్ధంలోకి ఉరికాయి. ఒక ఆదివారం పట్టపగలు వార్సాలో స్టారమ్ ట్రూపర్లతోగూడిన జర్మను సైన్యాన్ని నాశనంచేశారు. జర్మన్‌లున్న హోటళ్ళపైన, ఇళ్ళపైన, కార్లపైన దాడిచేశారు.

రెడార్మీ విజయాలు పోలిష్‌ప్రజల గెరిల్లా ఉద్యమాన్ని మరింత విజృంభింపజేసింది. సొస్నకోవిస్కీ గెరిల్లా దళాలలో అంతఃకలహాలుపెట్ట ప్రయత్నించి, విఫలుడయ్యాడు. గెరిల్లా దళాలపై అతడు తన యేజంట్లద్వారా దొంగచాటుదెబ్బలు కొట్టినా, వాటిని ప్రజలు తీవ్రంగా గర్హించారు.

రైళ్ళు పడగొట్టడం, రైల్వేమార్గాలు చెడగొట్టడం, జర్మను సైనికులను, సైనికాధిపతులను నాశనంచేయడం, పోలిష్ ఖైదీలను విడిపించడం, పోలీస్ స్టేషన్లను, ధాన్య సేకరణ కేంద్రాలను నాశనంచేయడం - ఇదీ గెరిల్లాల కార్యక్రమం. జర్మనులు మరింత ఘోరకృత్యాలు సాగించారు. గ్రామాలను గ్రామాలను తగలబెట్టారు. మామూలు పౌరులను వీధులలో ఉరితీసి వ్రేలాడకట్టారు.

(మిగతా 6 వ పేజీ చూడుడు.)

"దేశం ఒకటిగా ఉండడానికే రాజాజీ ప్రణాళిక!"

బెంగాల్ కాంగ్రెసు నాయకుని వివరణ

"భారతదేశం అంతా ఒకటిగా ఉండాలని అంగీకరించిన గాంధీజీయే, నేడు హిందూ ముస్లిం సమస్యా పరిష్కారానికి రాజాజీ ప్రణాళికను ఆమోదించడం పరస్పరవిరుద్ధం కాదా? అని కొందరు ప్రశ్నిస్తున్నారు. కాదని నా దృఢనమ్మకం. భారతదేశం ఒకటిగా ఉండడానికే ఆయన రాజాజీ ప్రణాళికను ఆమోదిస్తున్నారు. ఒకరిపట్లనొకరికి అనుమానాలున్నప్పుడు నిజమైన ఐక్యత సాధ్యంకాదు. అనుమానాలను తొలగింపకోగలిగినప్పుడే శాశ్వతమైన ఐక్యత సాధ్యమవుతుంది."

ప్రసిద్ధ బెంగాల్ కాంగ్రెసునాయకుల్లో ఒకరైన శ్రీ శరత్‌చంద్రగుప్త "ఎరైడ్ లేబర్ న్యూస్" (అమెరికా) పత్రికావిలేఖరి నిరిల్ చక్రవర్తితో అన్నారు. ఆయన ఇంకా ఇలా చెప్పారు:

"ప్రజల్లో ఒకభాగం తాము యితరులతో కలిసి కాకుండా, వేరై జీవించాలని, తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోవాలని, కోరుతూన్నప్పుడు అట్టి హక్కును నిజమైన ఏ సత్యాగ్రహి నిరాకరించడు. ప్రజాస్వామ్య పరిపాలనలో, ప్రజలు తమ యిష్టం వచ్చిన విధంగా జీవించే హక్కును ఎవరూ బలవంతంగా, అరికట్టకూడదు. అలా అరికట్టడం ప్రజాస్వామ్యపద్ధతిని వ్యతిరేకించడం తప్ప మరొకటికాదు. సమిష్టికుటుంబంనుండి ఒక సోదరుడు వేరై నివసించాలని కోరుతూన్నప్పుడు, ఆ హక్కును నిరాకరించడం సరికాదు; నిరాకరిస్తే ప్రజాస్వామ్య సూత్రాన్నే నిరాకరించడమన్నమాట. కాబట్టి, విడిపోయే హక్కును అంగీకరిస్తూ, అలా విడిపోవడం వల్లకలిగే నష్టాన్నిగురించి అతనికి బోధించి, నచ్చచెప్పవచ్చు. ఆ హక్కును గుర్తించినప్పుడే అతనికి కలిసివుండేలా నచ్చచెప్పి, మనతో తీసుకురావచ్చు. ఎందువల్లనంటే, అతనిలోవున్న అనుమానాలు అప్పుడే మాయమవుతాయి.

"ఇప్పుడు మనదేశం విషయంకూడాయింతే. ముస్లింలు విడిపోవాలని పట్టుబడుతూన్నయినాదు. వారిని కలిసివుండమని బలవంతం చేయడం ప్రజాస్వామ్యపద్ధతి కాదు. అలా బలవంతంచేస్తే, యీనాటి ప్రజలమీద అధికృత పేరుతో దౌర్జన్యంగా విరుచుకుపడ్డ హిట్లరుకూ, మనకూ భేదం ఏముంది? విడిపోయే హక్కు ముస్లింలకు యివ్వడంవల్లనే, స్వాతంత్ర్యం కలిగిన ఐక్యభారతదేశ నిర్మాణానికి వారి సహాయంకూడా పొందగలుగుతాం. రాజాజీప్రణాళిక ఆచరణలోకివస్తే, దేశం వెన్వెంటనే చిన్నాభిన్నమవుతుందని ఎవరూ చెప్పరు (ప్రతిష్ఠగాభావించే కొందరుతప్ప). దేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాతనే విడిపోయే హక్కు అమల్లోకి వస్తుంది; అదైనా, సర్వజనాభిప్రాయంపై ఆధారపడి యుంటుంది.

"మూడవపార్టీ ఒకటి దేశంలో ఉంటబట్టే, మనలో మనకుగల అనుమానాలు, అపోహలు, ఎక్కువౌతున్నాయనే విషయం మనం మరచిపోకూడదు. ఎప్పుడైతే మూడవపార్టీ తొలగిపోతుందో, అంటే దేశానికి ఎప్పుడు స్వాతంత్ర్యం లభిస్తుందో, అప్పుడు మన ముస్లిం సోదరులు విడిపోవాలని పట్టుపట్టరు. వారి దేశభక్తిలో మనకట్టి విశ్వాసం కలుగుతుంది. మనంకూడ ఐక్యజీవితంలోగల లాభాలనుగూర్చి వారిని ఒప్పించగలుగుతాం. మనదేశభక్తిలో కూడా వారికట్టి విశ్వాసం కలుగుతుంది.

"గాంధీజీ సూచనలకు, క్రిప్సుసూచనలకు, గలభేదం ఇందులోనే ఉంది. సామ్రాజ్యవాదం మన దేశంలో ఉంటూండగానే ముస్లింలను విడిపొమ్మని క్రిప్సు సూచనలు ప్రోత్సహించుతున్నాయి. గాంధీజీ సూచనలు అలాకాదు, భారతదేశాన్ని స్వతంత్రదేశంగా చేయడం కోసం అందరూ జరపవలసిన పోరాటంలో ముస్లింలుకూడా కలిసి రావడానికే గాంధీజీ ముస్లింల స్వయం నిర్ణయ హక్కును గుర్తిస్తున్నారు. క్రిప్సుసూచనల ఉద్దేశం జాతి నత్వం, జాతీయశక్తుల విభజన. గాంధీజీ సూచనల ఉద్దేశం, స్వాతంత్ర్య సమరంలో అన్యోన్యరక్షణ గట్టి పునాదులువేసి, జాతీయశక్తులను సమీకరించడం.

"కాబట్టి, గాంధీజీ గావిస్తున్న ఈ మహా ప్రయత్నానికి మనమంతాహర్షించుతూ, ఆయన బలపరచవలసియున్న యీ సమయంలో మన దేశీయుల్లోనే కొందరు సంకుచితమైన మతాభిమానంతో యీ ప్రణాళికను వ్యతిరేకించడం, ఇండియా కార్యదర్శికి విజ్ఞప్తిచేసే స్థితికి దిగజారడం, విచారించవలసిన విషయం. బ్రిటిష్‌ప్రభుత్వం సరిగ్గా యిట్టి అవకాశంకొరకే వేచికూర్చుంది. ఎందువల్లనంటే మనలో మనకుగల అనైక్యతవల్లనే అది మనపై పెత్తనం చెలాయించగలుగుతోంది. కాబట్టి, సంకుచిత మతాభిమానంతో నిండిన యిట్టివైఖరి మన దాసిత్వాన్ని సుస్థిరం చేయడానికి, మన ముస్లిం సోదరులకు - మనకు మధ్యగల అగాధం ఎక్కువ కావడానికి, ఉపయోగపడుతుంది.

"ఈ విషయాన్ని మనం వెంటనే గ్రహించి, గాంధీజీని పూర్తిగా బలపరచవలసియుంది. బెంగాల్ తీవ్రమైన మతదురభిమానాలకు పేరుగాంచింది. హిందూ విద్యార్థులు వాటిల్లో ఎక్కువగా పాల్గొన్నారు. మనలోవున్న సంకుచితభావాలే యింతవరకు మనరాష్ట్రంలో మతసామరస్యం కుదరకుండా చేశాయి. అందువల్ల పూనా ఒడంబడిక యొక్క ముఖ్యోద్దేశం నెరవేరలేదు. 'కమ్యూనల్ ఎవార్డు' (ఎన్నికలలో హిందువులు - ముస్లిములు - విన్నజాతులు - ఆంగ్లో-ఇండియన్లు, మొదలైనవారు వేర్వేరునియోజకవర్గాలలో వోటుచేసే పద్ధతి) సుస్థిరంగా ఉండిపోయింది, రామ్సేమాక్డోనాల్డు (అప్పటి బ్రిటిష్ ప్రధాని) యొక్క కుట్రలంటే మనం అంతా అసహ్యించుకున్నవారమే. కాని అటువిమ్మట మనం ప్రదర్శించిన వైఖరి మాక్డొనాల్డును బలంచేకూర్చింది. ఈ సారి ఆ పొరబాటు జరగకూడదు. మనలో మనకు గల అభిప్రాయభేదాలను రూపుమాపుకొని, అనుమానాలకు తావులేకుండా చేసుకొని, సంఘీభావంతో ముందుకు సాగాలి. ఇట్టి దృక్పథంతో మనం అంతా గాంధీజీ యొక్క ప్రయత్నానికి బలం చేకూర్చాలి."

వివిధ వార్తలు

బెజవాడతాలూకా ఎయిడెడ్ ఉపాధ్యాయుల మహాసభ శ్రీ పాటిబండ మాధవశర్మగారి అధ్యక్షతను 5—8—44 వ తేదీన జరిగింది. బెజవాడ రేంజి సీనియరు డిప్యూటీ యిన్‌స్పెక్టరు గారైన శ్రీ బులుసు సత్యనారాయణగారు, జూనియర్ డిప్యూటీ యిన్‌స్పెక్టరు మహమ్మద్ యిస్మాయిల్ సాహెబ్‌గారు సభకు హాజరైనారు. 120 మంది ఉపాధ్యాయులు సభకు వచ్చారు. పరీక్షలకు వెళ్లే, ఉపాధ్యాయులు విద్యావిధానాన్ని గురించి, సంఘజీవనంలో ఉపాధ్యాయుల స్థానం, ప్రభుత్వ కర్తవ్యం, ఉపాధ్యాయుల కష్టసుఖాలనుగురించి అధ్యక్షులు, విపులంగా ఉపన్యసించారు.

దుర్వ్యయాన్ని రద్దుపరచాలనీ, ఉపాధ్యాయుల జీతాల్లోనుంచి మేనేజిమెంటు తీసుకునే 100 కి రు. 15 ప్రభుత్వం అదనంగా మేనేజిమెంటుకు యివ్వాలనీ, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు బోర్డు ఉపాధ్యాయులతోపాటు జీతం, యుద్ధభత్యం, యింక్రిమెంటు యివ్వించాలనీ, నిష్పత్తిపరకు రద్దుచేయాలనీ, గ్రాంటు బిల్లులతో వివరాలుకూడా యివ్వవలెననీ, హైయర్ గ్రేడ్ ట్రెయినింగు ప్యాసైన ఉపాధ్యాయుల సర్టిఫికెట్ స్కూలుఫైనలు ప్యాసయిన సెకండరీ గ్రేడ్ సర్టిఫికెట్‌గా మార్చాలనీ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి.

ఆంధ్ర గ్రంధాలయ మహాసభ

26 వ ఆంధ్రదేశ గ్రంధాలయ మహాసభ నైజాం సింగరేణి కాలరీస్‌లో 1944 ఆగస్టు 24, 25, 26 తేదీలలో జరుగుతుంది. ప్రతినిధులు 23 తేదీ సాయంత్రానికే సింగరేణికి చేరవలసి యుంటుంది.

మహాసభాధ్యక్షులుగా హైదరాబాదు వాస్తవ్యులు సుప్రసిద్ధ కవి పండితులునగు శ్రీయుత బూరుగుల రామకృష్ణారావు, బి. ఏ., ఎల్. ఎల్. బి. గారు ఎన్నుకోబడిరి. మహాసభను ప్రారంభించుటకు "గోల్కొండ" పత్రికాధిపతులు శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డి, బి. ఏ., బి. ఎల్. గారు అనుమతించారు.

మహాసభ సందర్భంలోనే ప్రచారక, వయోజన విద్య, నిర్వహణ శాఖా సమావేశములు కూడా జరుగుతాయి.

గ్రంధాలయాలకు, వయోజనవిద్యకు సంబంధించిన తమ అనుభవాలను ఈ శాఖా సమావేశాలలో చదువు నిమిత్తం గ్రంధాలయ సేవకులు, వయోజన విద్యా ప్రచారకులు వ్యాసాలు వ్రాసి, ఆగస్టు 20 తేదీ లోపల మహాసభాహ్వాన సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ ఆకుల లక్ష్మీనారాయణగారి పేరిట (సింగరేణి కాలరీస్ (వయా) డోర్నకల్, యస్. యస్. రైల్వే) పంపాలి. వ్యాసాలతోపాటు ప్రబోధకరమైన పాటలు, పద్యాలు కూడా పంపవచ్చు.

పాతూరి నాగభూషణం

కార్యదర్శి. ఆంధ్ర దేశ గ్రంధ సంఘం.

వైజ్ఞానిక పోటీ ప్రదర్శనాలు

గుంటూరు తాలూకా యువజన సంఘ యాజమాన్యమున తాలూకా వైజ్ఞానిక పోటీ ప్రదర్శనాలు పొన్నెకల్లులో 'నటకావతంస' శ్రీ స్థానం నరసింహారావుగారి అధ్యక్షతక్రింద ఆగస్టు 30, 31 తేదీలలో జరుగుతాయి. అభ్యుదయరచనలు, (చిన్నకథలు, గీతాలు, పద్యాలు, వ్యాసాలు) వక్తృత్వపోటీలు (జీవితాశయం, కళ, దానిప్రయోజనం) చిత్రలేఖన, వాయిద్యపోటీలు (నాగస్వరం, ఏ దేశం, ఫ్లూట్) పాటలు, నాటకాలు మొదలైనవాటిలో పోటీలు జరుగుతాయి. పోటీలలో పాల్గొనువారు తమపేర్లను చిరునామాతో సహా ఆగస్టు 30.లోపల తాలూకా యువజనసంఘ కార్యాలయానికి (రైలుపేట, గుంటూరు) పంపాలి. ప్రవేశ రుసుము రు 0-8-0.

ఇంగ్లండులో కామ్రేడ్ డాంగే పర్యటనం

మిడ్లండ్ లేబర్‌పార్టీ, కోఆపరేటివ్ ఉద్యమం, ట్రేడ్‌కౌన్సిల్, భారత కార్మికుల ఆహ్వానంపైన కామ్రేడ్ డాంగే, బర్మింగ్‌హాం, ఉల్వర్‌హాంప్టన్, కవెంట్రీ మొదలైన ప్రధాన నగరాల్లో పర్యటనంచేసి, అనేక సభల్లో ఉపన్యాసించారు. అమెరికా విమోచకపక్షమైన స్పార్క్‌బ్రూక్‌లో యేర్పాటుచేయబడే సభల్లో కూడా కామ్రేడ్ డాంగే భారతదేశ సమస్యను గురించి ఉపన్యసించబోతున్నారు.

బీహార్‌లో కలరా

బీహార్ రాష్ట్రంలో కలరావ్యాధి మహా తీవ్రరూపంతో చెలరేగుతూంది. వేలకువేల ప్రజలను ఊడ్చిపెట్టుకొంది. ఒకవారంలో ఈ వ్యాధి 2284 మందికి తగిలి, వారిలో 1257 మంది చనిపోయారు. ఇంతవరకు ప్రభుత్వ లెక్కల ప్రకారం కలరావల్ల 50000 మంది హతులైనట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ముజఫర్‌పూర్, చాంపరాన్, పాట్నా, దర్భాంగా, గయ మొదలైన జిల్లాల్లో కలరా విలయతాండవం చేస్తున్నది. రాష్ట్రంలోని ప్రముఖకాంగ్రెసువాదులు, ముస్లింలీగ్ వర్గులు, కలిసి కలరానివారణకు పనిచేస్తున్నారు.

తరుగు ప్రాంతాల్లో కరువు నరికట్టాలంటే—

ఉత్తర విశాఖజిల్లా చీపురుపల్లి తాలూకాలో కరువుపరిస్థితులు చాల తీవ్రంగా ఉన్నాయి. ఈ నెల మొదటివారంలో విశాఖపట్టణంలోని 'ప్రేమసమాజ సభ్యులు (జీవకారుణ్యదృష్టితో సమాజసేవ చేస్తున్న ఒక సంస్థ) ఉత్తరవిశాఖలో పంచారం చేసి ఈ దిగువ విషయాలను ప్రకటించారు.

చీపురుపల్లి తాలూకాలో రేషనింగు ఉన్నప్పటికి ఉద్యోగస్థులకు మాత్రమే పూర్తిరేషన్ దొరుకుతూంది. పేదలు నోచుకొన్నది దానిలో సగానికి మాత్రమే. మిగతా సగం కొనుక్కుందామా అంటే అధికధరలుపెట్టి దొంగ మార్కెట్టులో కొనుక్కొగలశక్తి వీరికిలేదు. తిండిలేక పేదలు అలమటించి పోతున్నారు. పచ్చిదాలెంకలక్కూడా అంబలి తప్ప వేరేగతి లేకుంటోంది.

ఒక్క చీపురుపల్లి తాలూకాలోనేకాకుండా ఇతర తాలూకాల్లో కూడా వీరు పంచారం చేశారు.

శ్రీకాకుళం (చికాకోల్) తాలూకాలో సముద్రప్రాంతంలోని గ్రామాల్లో పేదలకు తిమటకు తిండి, కట్ట బట్టకరువయింది. ఆకు కూరలే వీరికి ఆహారం. సరియైన తిండిలేక చాలమంది మరణించారు. కొద్దిరోజుల నుండి ఇక్కడ రేషనింగు అమలు జరిపారు. కాని రేషన్‌వరకు నయినా కొనగలశక్తి చాలమందికి లేదు.

కళింగపట్నం సముద్రప్రాంతంలోని శాలరి పల్లెల్లోకూడ ఇవే పరిస్థితులు ఏర్పడ్డాయి.

పరపన్న పేటలోను, వలాసానమీవమందలి సముద్ర ప్రాంత గ్రామాల్లోను పేదల స్థితి ఈ విధంగానే హృదయవిదారకంగా ఉంది. పొట్టకూటికోసం ఉన్న ఊరు విడిచి కదిలి పోతున్నారు ప్రజలు. నేడాప్రాంతాల్లో వందమంది కూడా లేనిగ్రామాలున్నాయి.

ఇచ్ఛాపురంలో కలకత్తాదృశ్యాలు ప్రత్యక్షమవుతున్నాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గుక్కెడు గంజినీళ్లు దొరుకుతాయనే ఆశతో, తండోపతండాలుగ వచ్చి నగరంలో చేరుకుంటున్నారు. రోడ్లప్రక్కనే పిరివాసం. రోజు కొకరిద్దరు చనిపోతున్నారు కూడా.

అన్నిప్రాంతాల్లోను తిండిలేకపోవడంవల్ల అంటువ్యాధులు కూడా చెలరేగుతున్నాయని పై సంఘంవారు ప్రకటించారు.

గుంటూరు జిల్లాలో

ఇంచుమించు ఇలాంటి పరిస్థితులే గుంటూరు జిల్లాలోని పల్నాడు తాలూకాలో ఉన్నాయి; సత్తెనపల్లి, నర్సారావుపేట తాలూకాలు గుడ్డిలోమెల్ల అన్నట్టున్నాయన్న సంగతి మన మెరిగినదే. ఉదాహరణకు సత్తెనపల్లి తాలూకాలో పెద్దగ్రామాల్లో ఒకటయిన కాట్లూరు చూడండి. దీని జనాభా 4 వేలు. వీరిలో సగానికి పైగా ఇతరప్రాంతాల నుంచి వచ్చే దిగుమతులమీద ఆధారపడి ఉన్నవారు. ఇలాంటి పరిస్థితుల్లో, ధరలు కంట్రోలు చేయబడ్డా, అమలు జరగడంలేదు: వర్తకులు అధికధరలకే అమ్ముతున్నారు. కూలినాలిజనం అల్లాడిపోతున్నారు.

ఆ తాలూకాలోనే నార్నెపాడు గ్రామంలో వ్యవసాయకూలీల పరిస్థితి దుర్భరమయింది. ఇక తినటానికి లేక కొంతమంది వ్యవసాయకూలీలు సత్తెనపల్లి తహశీల్దారుకు వద్దకుపోయి, పరిస్థితుల్ని వివరించారు. బియ్యం సేరు శేర్ల చొప్పున అమ్ముతున్నారన్నారు. అది కూడా 1833 నాటిమానికలతో కొలుస్తున్నారన్నారు. కంట్రోలు అమలుజరిపించమని ప్రార్థించారు. జిల్లాకలెక్టరుకి కూడా మహజరు పంపుకున్నారు.

గుంటూరు తాలూకాలో కొన్నిప్రాంతాల్లో పరిస్థితులెంత దుర్భరమవుతున్నాయో ఈ క్రింది ఉదంతాన్నిబట్టి తెలుస్తూంది. నేలపాడు గ్రామప్రజలు మంగళగిరి డిప్యూటీ తహశీల్దారుకి పరిస్థితులన్నీ వివరించి, నక్రమంగా తమకు బియ్యం అందే సదుపాయం చేయవలసిందని కోరదల్చుకొన్నారు. అప్రకారం గతమాసం 27 వ తేదీని గ్రామ ఆహార కమిటీ నాయకత్వంక్రింద, ప్రజల తరపున 20 మంది రైతులు, కూలీలు డెప్యుటేషన్ బయలుదేరారు. దారిలో బనవోలు, కురగల్లు గ్రామాలున్నాయి. డెప్యుటేషన్ విషయం తెలుసుకొన్నారు. 'మా గతికూడా అలాగే ఉంది, పదండి మేముకూడా వస్తాము' అన్నారు. వారు, వీరు అంతాకలిసి మంగళగిరి చేరుకున్నారు. "వర్మిట్లకు బియ్యం సప్లయి చేయాలి; దొంగ వ్యాపారాన్నరికట్టాలి." మొదలయిన నినాదాలు మారుమ్రోగాయి. ఊరిలో అప్పటికప్పుడే ప్యాక్టరీల దగ్గర బియ్యంకోసం తపస్సుచేస్తున్నారు కొందరు. వారిలో కూడా వందమందివచ్చి డెప్యుటేషన్‌లో చేరారు. ఈ విధంగా ఒక గ్రామం నుంచి బయలుదేరిన డెప్యుటేషన్, చివరకొక విశాలప్రాంతానికి డెప్యుటేషనుగావిస్తరించింది. దుర్భర క్షామక పరిస్థితులు ఆప్రాంతంలోని ప్రజాసామాన్యాన్ని ఒక్కవిధంగా వేధిస్తున్నాయనడాని కిదొకనిదర్శనం. ఈడెప్యుటేషన్ కోరికలను డిప్యూటీతహశీల్దారు చాలవరకు నెరవేర్చారు. నేలపాడుకి 18 బస్తాలకు, తూళ్లూరు కో-ఆపరేటివు స్టోర్సుకి 100 బస్తాలకు పర్మిట్లిచ్చారు. ఇతరగ్రామాల నుంచి వచ్చినవారికి ఒక్కొక్కరికి రు. 2 ల బియ్యం ఇప్పించారు. మంగళగిరి ఫ్యాక్టరీలకు ధాన్యం రు. 11 ల చొప్పున సప్లయి కావడంలేదనీ, అందువల్ల తాము కంట్రోలు రేటుకి బియ్యం ఇవ్వలేమనీ వర్తకులు గోలపెడుతున్నారు; కాబట్టి రైతులు రు. 11 ల రేటుకే ధాన్యంసప్లయిచేసేలా రైతుసంఘాలు శ్రద్ధతీసుకుంటే, బియ్యం కంట్రోలురేటుకు విరివిగా అందేలా చూచేపూచీ తనదని హామీ ఇచ్చారు. ప్రజాసంస్థల సహకార అవశ్యకతను గుర్తించారు. పావుమూటల అమ్మకాన్ని ఆపివేస్తామన్నారు. అదనపు స్టాకులను కమాండీరు చేయడంలో ఆహారకమిటీలు తోడ్పడాలని కోరారు.

రిజర్వు స్టాకులు అవసరం

ఈపరిస్థితులవల్ల వ్యక్తమవుతూన్న విషయమేమిటి? ప్రభుత్వం కమాండీరింగు ప్రారంభించి ఇప్పటికి ఎంతోకాలమయింది. అయినా తరుగు ప్రాంతాలకు కావలసిన రిజర్వు స్టాకులకు ఇంకా ఏర్పాటు చేయలేక పోతూంది. రిజర్వుస్టాకు లేనికారణంలో ప్రభుత్వం ధరలను కంట్రోలుచేసినా, రేషనింగు అమలుజరిపినా ప్రయోజనం ఏమాత్రం ఉండదని కరువు అనుభవాలన్నీ చాటుతున్నాయి. ధరలను కంట్రోలుచేసినా, దొంగవ్యాపారాన్ని అరికట్టడానికి ప్రజాసంస్థల సహకారంతో పని చేయకపోతే, దీనివల్ల ఎక్కడికక్కడ కంట్రోలు భగ్నమవుతూంది. స్టాకులను నిలవచేయాలనీ, కంట్రోలురేషనింగుల విషయంలో ప్రజాసంస్థల సహకారాన్ని పూర్తిగా పొందాలనీ దేశమంతటా ఆందోళన సాగుతోంది. ఈ విషయంలో ఇంతవరకు తగిన చర్యలు తీసుకోకపోవడంవల్ల కలిగిన ఫలితాలే ఉత్తర విశాఖలోను, పల్నాడు, సత్తెనపల్లి మొదలయిన ప్రాంతాల్లోను ఏర్పడిన తీవ్ర పరిస్థితులు. ఇలానే ఉపేక్షిస్తున్నట్లయితే పరిస్థితులు భయంకరంగా పరిణమించగలవు - ముఖ్యంగా పంటలు కరువైన ఉత్తర విశాఖ, పల్నాడు మొదలయిన ప్రాంతాల్లోను, ఇతర ప్రాంతాల్లోను కరువు [illegible] తుంది. అరికట్టవలసిన బాధ్యత, ప్రభుత్వానిది. ప్రభుత్వం [illegible] రైతులు తమ అవసరాలకు [illegible] ధాన్యాన్ని, కంట్రోలు రేటు ప్రభుత్వానికి అమ్మాలి. ఇలా చేసినట్లయితే [illegible] చేసే అవకాశం దొంగవ్యాపారులకు [illegible] దేనికవకాశముండదు. [illegible] కరువు ప్రాంతాలకు [illegible] సరుకును ప్రభుత్వం [illegible] వినియోగించాలి. ఇందుకై ప్రజలు ఇంకా అధికతరంగా ఒత్తిడి చేయాలి. దొంగ వ్యాపారాన్నరికట్టడానికి ప్రభుత్వం [illegible] సంస్థల సహకారం పూర్తిగా [illegible].

కిరసనాయిల్ దొంగవ్యాపారం అరికట్టడానికి ప్రజల ఆందోళన

"ఇకమీదట ఎప్పుడూ ఇలాచేయను. సరుకును సక్రమంగా అమ్ముతాను." అంతవరకు కిరసనాయిలులో దొంగవ్యాపారం సాగిస్తూ వచ్చిన అతుకూరు నాగేశ్వరరావు (కొటికలపూడి - బెజవాడతాలూకా) గతమాసం 27 న తన గ్రామ ప్రజల ఎదుటనిలబడి చెప్పుకున్న క్షమార్పణ ఇది. జూన్ నెల కోటా సరుకుతెచ్చి జూన్ నెల 23 వ తేదీ వరకు అమ్మకుండా దాచివేశాడు. ఏవో కల్లబొల్లి కబుర్లుచెప్పి, సరుకులేదని అబద్ధాలాడాడు. కాని రైతుసంఘ కృషివల్ల రహస్యం బయటపడింది. దానితో ఇంచుమించు ఏడాదిగ అతను సాగిస్తూ వచ్చిన దొంగవ్యాపారం అరికట్టబడింది.

నూజివీడు పట్టణంలో గతమాసం 31 వ తేదీని రైతుసంఘ వర్కర్లు, విద్యార్థులు కలిసి దొంగతనంగా పోతున్న సరుకును పట్టుకున్నారు. వేరుకనగపిండి అని చెప్పి రెండు డబ్బాల కిర్సనాయిలు, మూడు మణుగుల పంచదారను దొంగతనంగా తీసుకుపోతున్న బండిని ఆపి పోలీసుస్టేషనుకుపంపారు. గోగినేని వెంకయ్య అనే ఆయన క్రితం రోజు పర్మిటుపొంది తన కొట్టునుంచే పంచదారను తీసుకుపోతున్నట్లు పట్టణంలో పెద్ద వ్యాపారస్తుడు, జిల్లా ఆహారకమిటీ సభ్యుడయిన పెనుగొండ రంగారావు అనేఆయన వచ్చిచెప్పారు. మరునాడు, వెంకయ్యగారిని కలుసుకోగా తన పేర పర్మిట్ లేదనీ, పంచదార తాను తీసుకువెళ్ళలేదనీ చెప్పారు. ఈ విషయం డిప్యూటీ కలెక్టరుకు తెలియజేశారు. విచారణ జరుపుతానని ఆయన అన్నారు.

కిరసనాయిల్ కరువుతో ప్రజలు చాల ఇబ్బందిపడిపోతున్నారు. విద్యార్థులకు రాత్రిపూట చదువుసాగడం అసాధ్యమవుతూంది. ఈ కిరసనాయిలులో దొంగవ్యాపారం సాగిస్తున్నవారి ఆటలను అరికట్టడానికి ప్రజాసంస్థల నాయకత్వాన ప్రజలు చొరవ తీసుకుంటున్నారు. కిరసనాయిలు పంపకంలో కూడా సక్రమ పద్ధతులకోసం ఆందోళన సాగిస్తున్నారు.

గూడూరు కార్మికుల కోర్కె


గూడూరు (నెల్లూరు జిల్లా) లో, కిరసనాయిల్ డిపోవద్ద రద్దీది ఇంతంతగాదు. బలహీనులకు, పేదలకు కిర్సనాయిలు పొందే అవకాశమేలేకుండాపోయేది. ఈపరిస్థితివిశొంగించి అందరికీ సక్రమంగా కిరసనాయిలు అందేలా రేషనింగు అమలు [illegible] గూడూరు మైకా కార్మికులసంఘమూ, [illegible] కమ్యూనిస్టుపార్టీ గత పదిమాసాల [illegible] ఆందోళన సాగిస్తూ వచ్చాయి. [illegible] రేషనింగు సూత్రానికి అంగీకరించారు. [illegible] అంగీకారాన్ని అవకాశంగా తీసుకొని [illegible] సంఘాలు రేషను కార్డులు సక్రమ[illegible] అయేలా కృషిచేశాయి. అంతటితో [illegible] కాలు తొలగిపోలేదు. ప్రతినెలా 10 [illegible] వరకు స్థానికాధికారులు సరుకు [illegible] చేయడంలేదు. వచ్చిన సరుకును [illegible] చాలవరకు దొంగమార్కెటుకు [illegible] న్నారు. దొంగమార్కెట్టులో తక్కెడు [illegible] చొప్పున కూడ అమ్ముతున్నారు. [illegible] వార్డులలో వర్తకులు అమాయకుల [illegible] 1 పీసాకాని ½ పీసా మాత్రమే పోస్తున్నారు. ఎక్కువడబ్బుకూడ వసూలుచేస్తున్నారు. మైకా కార్మికసంఘం ప్రతివార్డులోను ఎంత సరుకు పంపకం జరుగుతున్నది లెక్కలతీసి తహశీల్దారు వద్దకు పంపింది — ఈ అక్రమాలను అరికట్టమని వారుకోరుతున్నారు. కాని, అధికారులు కదలడంలేదు.

నెల్లూరు జిల్లాలోనే పురిణిగ్రామంలో 90 ఇండ్లకు రెండుసంవత్సరాల నుండి అరకాయకుతక్కువకాకుండా పోస్తుండేవారు. ఈ మధ్య పావుకాయ పోయ నారంభించారు. ఇది మా కెందుకూ చాలదు - మా కక్కరలేదని ఆ 90 ఇళ్లవారు నిరాకరించారు, దానితో కిరోసిన్ కార్డులు నిరర్థకమయ్యే పరిస్థితులేర్పడ్డాయి. వెంటనే తాలూకా రైతుసంఘం కలుగజేసుకొని, రైతులందరూ కార్డులు తీసుకొనేలా నచ్చచెప్పి, అపైని మునసబువద్దకు పోయి అరకాయ చొప్పున పోయవలసిందని కోరారు. పరిస్థితులన్ని తెలుసుకొని ఆయన అందు కంగీకరించారు.

ఈ విధంగా పంపకాల్లో సక్రమపద్ధతుల కోసం కూడా ప్రజాసంస్థలు కృషిసాగిస్తున్నాయి. ప్రభుత్వాధికారులు తోడ్పడి ఈ కృషిని జయప్రదంచేయాలి. ప్రతినెలా సకాలానికి కిరొసిన్ అందజేయాలి. కార్డుల్లో ఇవ్వబడిన కోటా పూర్తిగా ఇవ్వాలి. వర్తకుల అక్రమాలు తనిఖీచేస్తుండాలి. ప్రజలు ఆమోదించిన వర్తకులనే పంపకానికినియోగించాలి.

తూర్పు ప్రష్యాను పోలండు ఎందుకు కోరుతూంది?

పూర్వం పోలండుకుచెంది, జర్మనీలోఉన్న (1) పొమరేనియా (2) తూర్పుప్రష్యా (3) సైలీసియాలను తిరిగి పోలండులో కలపాలని పోలిష్‌జాతీయ స్వాతంత్ర్యకమిటీ కోరుతోంది. అప్పుడు ఏర్పడే నూతన పోలండునూ, దాని సరిహద్దుదేశాలనూ ఈ పక్కపటం తెలియజేస్తోంది.



పోలిష్ జాతీయ స్వాతంత్ర్య కమిటీ జూలై 21వ తేదీన ఒక ప్రణాళిక ప్రకటించింది. అందులో పోలండ్ భవిష్యత్ స్వరూపం ఎలావుండాలో వ్రకటించింది. ఇదివరకు పూర్వం పోలెండుకుచెందిన "పొమెరేనియా, పోలిష్ సైలీషియా, తూర్పు ప్రష్యా" భూములను తిరిగి ఇవ్వాలని అంది. సముద్రానికి మార్గం ఇవ్వాలనికోరింది. ఓడెర్‌నదిపై "సరిహద్దు గుర్తులు" నెలకొల్పాలంది.

ఈ కోర్కెల అర్థం ఏమిటి? స్వతంత్రమైన బలిష్ఠమైనపోలండుకావాలనిస్వాతంత్ర్యప్రియులందరూ కోరుతారు. అంటే పోలెండు యుద్ధానికిపూర్వం అవలంబించిన పద్ధతులు మానివేయాలి. తూర్పున సోవియట్‌భూమిని పోలెండ్ ఆక్రమించింది. ఇంకా మ్యూనిక్ ద్రోహకాలంలో జకొస్లోవేకియానుండి కొంత కాజేసింది. ఇట్టి దురాక్రమణమాని, పోలిష్ దేశభక్తులు తమ ప్రణాళికలో చెప్పినట్లు పోలిష్-సోవియటు-జకొస్లావక్ రాజ్యాల మధ్య మైత్రితో తూర్పు సరిహద్దులు యేర్పడాలి. అంటే సోవియటు భూములను సోవియటుకు, జకొస్లొవేకియాది జకొస్లొవేకియాకు ఇచ్చివేయాలి. ఇక పశ్చిమ సరిహద్దులు చూద్దాం. పోలెండు యెప్పుడూ ఆర్థికంగాను, స్ట్రాటజిక్‌గాను (యుద్ధతంత్రానికి అనువుగా) తూర్పు ప్రష్యాపై ఆధారపడుతూవచ్చింది. అందుచేతనే జర్మనీకి ఇంతబలం ఏర్పడింది.

కాబట్టి తూర్పున స్లావ్ జాతులతో వైరం పెట్టుకొంటూ, ఇటు పడమట ఆర్థికంగాను జర్మన్ల దయాదాక్షిణ్యం మీద పోలండు బ్రదుకుతూవచ్చింది. తిరిగి అట్టి పోలండే నిర్మింపబడితే, జర్మనీ మరొకసారి దురాక్రమణకై మిలటరీరీత్యా బలం సంపాదించే అవకాశం లభించుతుంది. మరొక ప్రపంచ యుద్ధానికి దారితీస్తుంది.

అందుచేతనే పోలిష్ జాతీయ స్వాతంత్ర్య కమిటీ, సముద్రమార్గాన్ని, ముడిపదార్థాలు దొరికే ప్రదేశాన్ని, పారిశ్రామిక ప్రదేశాన్ని, జర్మనీనుండి కావాలని కోరుతోంది. ఈ కోరికలో అన్యాయం ఏమీలేదు. లండన్‌లోని పోలిష్ కాందిశీక ప్రభుత్వంలాగా ఇదితూర్పున పరాయివారి ప్రదేశాలను కోరడంలేదు. జర్మనీనుండి పోలండు ఇప్పుడు కోరే ప్రదేశాలన్నీ పూర్వం పోలండువే. వాటిని 15వ శతాబ్దంలో జర్మను యుద్ధ ప్రభువులాక్రమించి జర్మనీలో కలిపివేసికొన్నారు.

అప్పటినుండి ఈ ప్రాంతాలన్నీ పెద్ద పెద్ద జర్మను భూస్వాముల (జంకర్సు)కు స్థావరమయినాయి. ఈ భూస్వాములముఠాయే తరతరాలనుండి జర్మను ప్రజల పాలిట రాక్షసులయ్యారు. ప్రజాస్వామ్యశక్తుల ప్రయత్నాలన్నిటినీ వీరే అణచివేస్తూవచ్చారు. "తూర్పువైపుకు సాగండి" అనే నినాదంతో ప్రపంచ యుద్ధాలకు దారితీస్తూ వచ్చారు.

అందుచే, ఈ భూస్వాములకు నిలయాలైన ఈ ప్రాంతాలను తిరిగి పోలెండులో కల్పడంవల్ల జర్మనుప్రజలకు ఉత్తరోత్తరా క్షేమకరమైన శాంతియుత జర్మనీ ఏర్పడుతుంది. అంటే యుద్ధాలకు దారితీసి మారణహోమంలో జర్మనుప్రజలను వంపేదిగాక శాంతియుత ప్రజాస్వామ్య జర్మనీకి దారితీస్తుంది. ఇంతేగాక పోలెండు ఇదివరలాగా తూర్పు ప్రష్యాపై ఆర్థికంగాను స్ట్రాటజిక్‌గాను (యుద్ధతంత్రానికిఅనువుగా)ఆధారపడవలసిన అధోగతి పట్టదు. కామ్రేడ్ స్టాలిన్ చెప్పిన "బలిష్ఠమైన, స్వతంత్ర, స్వేచ్ఛా పోలండు" అప్పుడే నిర్మింపబడుతుంది.

(3వ పేజీ తరువాయి)

ఐక్యత

జర్మన్లచేసే ఘోరకృత్యాల నెదిర్చడానికి రహస్య ఉద్యమ శక్తులలో ఐక్యత కావాలనే వాంఛ ప్రతివారిలో ఉదయించింది. ఇదిగాక ఆయుధాల సమస్యకూడ ఒకటి వచ్చింది. 1939 లో ఓడిపోయినప్పుడు దాచిన ఆయుధాలను ఇప్పుడు బయటికి తీశారు. జర్మను సైన్యాలనుండి, దిపోలనుండికొన్ని కాజేశారు. జర్మన్ల దబ్బుదోపిడి చేసి కొన్ని కొన్నారు. లండన్‌లోని పోలిష్‌ప్రభుత్వం తమ ఏజంట్లకు పంపినవి మా చేతులలో పడ్డాయి. కాని ఇవి చాలవు. ఈ సమస్యను పరిష్కరించడానికి ఒక కేంద్రనాయకత్వంకావాలి. 1943 చివరిలో దాయబారాలు ప్రారంభమయాయి. ఎన్నో అష్టకష్టాలమధ్యదళరంగంలో "ప్రజాసైన్యం" అనేది ఏర్పడింది. బయటినుండి ఎట్టి సహాయమూ లేదు. ఇలాంటి సమయంలో లండన్‌లోని కాందిశీక ప్రభుత్వం తమ దళాలకు మరొక కొత్తపేరు పేరుపెట్టింది. కాని అదళాలలో కొద్దిమంది సైనికాధికారులు తప్ప మామూలు సైనికులెవరూలేరు. ఉన్నసమయాలలో కూడా వారిని జర్మన్లపై యుద్ధంచేయడానికి ప్రోత్సహించలేదు. పైగా అసైనికోద్యోగులు వాళ్ళ పత్రికలు సోవియట్‌వ్యతిరేక ప్రచారం సాగించాయి.

కాని ప్రజాసైన్యంప్రజలవలన ఏర్పడింది. ప్రజలకోసం, ప్రజాస్వాతంత్ర్యంకోసం, ఏర్పడింది. సొస్నకొవ్‌స్కీ సైన్యం ప్రజలకుదూరంగా ఉండి ప్రజాఉద్యమాన్ని అరికట్టుతోంది.

రాజకీయపార్టీల ఐక్యత

రహస్యఉద్యమం సాగిస్తున్న వివిధ కార్మికదళాలు రైతుదళాలు ఐక్యమయాయి. పోలిష్ కాందిశీకప్రభుత్వం చేతిలో ఉన్నకొద్దిమందికూడా తమ నాయకత్వంపై విసుగెత్తి వీటితో కలిశారు. యుద్ధసమయంలో ఈవివిధ పక్షాలకు సహకారం వచ్చింది. అదే ఈఐక్యతకు దారితీసింది.

1944 జనవరి ఒకటవ తేదీన "పోలండు నేషనల్‌కౌన్సిల్" (పోలండు జాతీయసమితి) ఏర్పడింది. ఈ కేంద్ర నాయకత్వంక్రింద వివిధ గెరిల్లాదళాలు పనిచేయసాగాయి. మిలిటరీ నాయకత్వం, పౌర పరిపాలనా నాయకత్వం ఏర్పడింది. ఈవిధంగాఏర్పడ్డ ఐక్యత, ప్రజా సైన్య నిర్మాణం, పోలిష్‌సైనికులలోను, ఆఫీసర్లలోను మరింత ఉత్సాహం కలిగించింది.

జర్మను సైన్యాలతోజరిపే యీపోరాటంలో కొత్త కొత్త కమాండర్లు,సబ్‌కమాండర్లు,సైనికులు, మాలోచేర ప్రారంభించారు. కాందిశీక ప్రభుత్వంక్రింది సైన్యాలుకూడ రా సాగాయి. జనరల్ రోల్యా అనే ఒక ఉన్నత సైనికాధిపతికూడా ఆ ప్రభుత్వపు వైఖరితో విసుగెత్తి ఇటువైపు వచ్చేశాడు. మా నేషనల్ కౌన్సిల్ ప్రతినిధులు సరిహద్దులుదాటి సోవియటు భూమిలోకి పోవలసివచ్చినపుడు గెరిల్లాల సాయంతో పట్టపగలు ప్రయాణం చేశాం.

ఆయుధాలు విరివిగా లేకపోవడంవల్ల మాలో చేరదలచినవారినందరిని చేర్చుకోలేకపోతున్నాం. ఆయుధాలేవుంటే, వేలకొలది సైన్యాలను తయారుచేయగలం. నేషనల్ కౌన్సిల్‌ద్వారా, మిత్రరాజ్యాలను ఆయుధాలిమ్మని మేము వేడుకొన్నాం.

మా తక్షణ కర్తవ్యం పోలిష్ ప్రజలను ఉత్తేజపరచి, పాయుదులనుచేసి, జర్మనులను పోలెండునుండి తరిమి, స్వాతంత్ర్యం సంపాదించడం.

మా యీ స్వాతంత్ర్య పోరాటం, తూర్పు, పశ్చిమరంగాలలోమిత్రరాజ్యాలుచేస్తున్న యుద్ధముతో సమన్వయింపబడి మిళితమౌతుంది.

—(టాస్ అనుమతిని)

కార్మికుల హక్కులపై దాడి

ఉత్పత్తిని కుంటుపరుస్తుంది

రాజమంద్రి స్పిన్నింగు మిల్సు జూలై 10వ తేదీని తిరిగి పనిప్రారంభించాయి. కార్మికులనందరిని తిరిగి మిల్లులోకి పంపడానికి కార్మికసంఘం కృషిచేసింది. జీతాలు, కరువుభత్యం మొదలయిన విషయాల్లో ఇబ్బందులు కొన్ని ఉన్నా, కార్మికులు తెల్లిషరతులు లేకుండా చేరసాగారు. నూలు నదికంగా ఉత్పత్తిచేసి, బట్టల కరువును పోగొట్టడానికి తోడ్పడాలనే దీక్షే ఇందుకుచాలవరకుకారణం. వీరిలో ఇట్టి చైతన్యం కలిగించింది యూనియన్. కాని, మిల్లు యజమానులు యూనియన్‌మీద దాడి ప్రారంభించారు. సహాయ కార్యదర్శిఅయిన బూచేటి వెంకటేశ్వర్రావును పనినుండి తొలగించారు. పదేళ్ల అనుభవం కలిగి, ఆ మిలులోనే మూడేళ్ళబట్టి రోలింగు శాఖలో పనిచేస్తున్న పడాల పుల్లారెడ్డి, షేక్ మీరాసాహెబ్‌గార్లను; రెండేళ్ళ సర్వీసు గల సత్తి వీరారెడ్డి, పడాలనారాయణగారలను కూడ తీసివేశారు. మూడుమాసాల నుండి మిల్లు కార్మికులను తెల్లాచెదరు కానీయకుండా నిలిపిన యూనియన్ ముఖ్యులపట్ల మిల్లు యజమానులవలంబించిన ఈ వైఖరిని కార్మికులేకాక, ఇతర కార్మిక సంఘాలవారు కూడ ఖండించారు. తూర్పుగోదావరిజిల్లా చేనేత పారిశ్రామిక సంఘ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర చేనేత పారిశ్రామికసంఘ ఉపాధ్యక్షులు మిల్లు యజమానులను కలుసుకున్నారు. నిపుణులను పనినుండి తొలగించడంవల్ల ఉత్పత్తికి కలిగేనష్టం, దానివల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులు వివరించారు. కాని మిల్లు యజమానులు ససేమిరా అన్నారు. వీరి ప్రవర్తన ప్రభుత్వానికి తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం కలిగించుకోవాలి. యజమానులఅక్రమాలనుఅరికట్టి, ఉత్పత్తిని కాపాడాలి.

అజాంజాహి మిల్లులో

వరంగల్లులోని అజాంజాహి మిల్లులోకూడ యజమానులు ఇలాంటి వైఖరినే అనుసరిస్తున్నారు. లోగడ జరిగిన సమ్మె సందర్భంలో శిక్ష సమర్థించిన మల్లేశంగారితో మాట్లాడనే నెపంమీద వెంకటేశం అనే వీవింగ్ శాఖ కార్మికుని తీసివేశారు. కార్మికులవ్యక్తి స్వాతంత్ర్యమ్మీదకూడ ఇలా దాడి ప్రారంభించడంవల్ల చివరకు ఉత్పత్తివిషయంలో కలిగే నష్టాలను ప్రజలు, ప్రభుత్వం గుర్తించాలి. కార్మికుల శాంతిని, తద్వారా ఉత్పత్తినికాపాడడానికి పూనుకోవాలి.

★

చేనేత పారిశ్రామికుల ఆందోళన

గతవారం దేశమంతటా చేనేత పారిశ్రామికుల్లో రేగుతూన్నఆందోళనను తెలియజేశాం. అనంతపూరుజిల్లాలోని ఉరవకొండలో రెండు వేలకుపైగా మగ్గాలున్నాయి, 5000 మందికవి జీవనాధారం. నూలు సప్లయిలేక ఒక నెల రోజులనుండి ఈ మగ్గాలు చాలవరకు మూలబడ్డాయి. కార్మికులస్థితి నానాటికి దుర్భరమవుతూంది. బట్టఉత్పత్తి కట్టిపోవడంచేత అదివరకు తయారయిన సరుకు ధర విపరీతంగా పెరిగింది. వెంటనే నూలు సక్రమధరకు సరిపడేంత అందజేయకపోతే పరిస్థితులుమరింత విషమిస్తాయి.

విశాఖజిల్లాలోని చీపురపల్లి తాలూకాలో కూడ పరిస్థితులు ఇదేవిధంగా ఉన్నాయి.

★ సమరాజకీయాలు

"గాంధీ-జిన్నా సంప్రతింపులు దేశచరిత్రలో నూతనాధ్యాయం"

— అ. భా. ముస్లింలీగ్ కార్యదర్శి

రెండు సంవత్సరాలనాటి ఆగష్టు తొమ్మిదికి, నేటి ఆగష్టు తొమ్మిదికి, ఎంత భేదం! రెండుసంవత్సరాలనాడు ప్రభుత్వం గాంధీజీని, కాంగ్రెసునాయకుల్ని అరెస్టుచేయడంతో ఆసేతుహిమాచలపర్యంతం క్రోధాగ్ని మిన్నుముట్టింది. రైళ్లు పడగొట్టడం, పట్టాలు పీకివేయడం, పోలీసుస్టేషన్లు తగులబెట్టడం, తీగలు తెంపివేయడం - యిదే స్వాతంత్ర్య పోరాటం అని ప్రజలు, కొందరు కాంగ్రెసువాదులు భ్రమపడ్డారు. విధ్వంసకచర్యలద్వారా దేశరక్షణను భగ్నంచేయడం ఒక సామ్రాజ్యవాద ప్రభుత్వ స్థానే మరో సామ్రాజ్యవాద ప్రభుత్వాన్ని ఆహ్వానించడంతప్ప మరొకటి కాదని ప్రజలు ఆనాడుగ్రహించలేకపోయారు. కాని, నేడో! కాంగ్రెసు-లీగ్ ఒడంబడిక ద్వారా జాతీయప్రభుత్వాన్ని సాధించి, దేశరక్షణలో పాల్గొనడమే స్వాతంత్ర్యమార్గమని దేశం గ్రహించింది.

ఈయేడు ఆగష్టు 9వ తేదీని గాంధీజీ యిచ్చిన కార్యక్రమం ప్రకారం దేశంలో యెక్కడా సత్యాగ్రహంగాని, సమ్మెలుగాని, శాసనోల్లంఘనంగాని, ఊరేగింపులుగాని, జరగలేదు. ప్రభుత్వాధికారులు అనుమతి యిచ్చిన సందర్భాలలోమాత్రమే సభలు, సమావేశాలు జరిగాయి. ఒక్క బొంబాయిలోమాత్రం 24 గురు కాంగ్రెసువాదులు "క్విట్ఇండియా" తీర్మానాన్ని చదివి సత్యాగ్రహం చేయడానికి సమావేశాలు జరిపినందుకు పోలీసులు అరెస్టుచేసి, సాయంత్రం విడుదలచేశారు.

పందలాది ప్రదేశాలలో గాంధీ - జిన్నాల మధ్య ప్రారంభంకాబోయే రాజీ సంప్రతింపులు జయప్రదంకావాలని కోరుతూ, హిందువులు, ముస్లిములు ఆరోజున ప్రార్థనలుచేశారు. సమిష్టి సమావేశాలలో తీర్మానాలు గావించారు. గాంధీజీ ఆదేశానుసారం రహస్య జీవితంగడుపుతున్న కాంగ్రెసువాదులు ప్రభుత్వానికి స్వాధీనమవుతున్నారు.

ఇలా జరుగుతుందని నిరంకుశాధికారులుగాని, లోను అనుచరులైన కాంగ్రెసు సోషలిస్టులు-ఫార్వర్డ్‌బ్లాకువారుగాని, అనుకోలేదు. గాంధీని ఎవరూ నమ్మడానికి వీల్లేదని, తిరిగి శాసనోల్లంఘనం చేయించడానికి చూడ్డానికి ప్రయత్నిస్తున్నాడనీ, నిరంకుశోద్యోగులు ఎదురు చూస్తున్నారు, గాంధీ-జిన్నాలమధ్య రాజీ అసంభవమనీ, తిరిగి పోరాటం ప్రారంభించి సామ్రాజ్యవాదుల్ని లొంగదీయడమే గాంధీజీ ఉద్దేశమనీ, కాంగ్రెసు సోషలిస్టులు-ఫార్వర్డ్‌బ్లాకువారు ప్రచారం చేస్తున్నారు. గాంధీజీ ఒకవైపు నిరంకుశాధికారులయొక్క, మరోవైపు "అతివాద" వదరుబోతులతో దేశాన్ని తప్పుద్రోవల నడిపించిన యీ రెండు ముఠాలయొక్క ఆశలను తలక్రిందు చేశారు.

అయితే, బొంబాయిలో 24 గురు కాంగ్రెసువాదులు సత్యాగ్రహం చేయడంవల్ల ప్రభుత్వం "లండన్‌టైమ్సు" వంటి కన్సర్వేటివ్ పత్రికలు, గాంధీజీమీద ఆరోపణలు చేయడానికి అవకాశం కలిగింది. అట్టి అవకాశానికికూడా తావులేకుండ చేసియున్నట్లయితే బాగుండేది.

మొత్తంమీద, ఈయేడు ఆగష్టు 9 తేదిని యావద్భారతదేశం యొక్క దృష్టి గాంధీ-జిన్నాలమధ్య జరుగబోయే రాజీ సంప్రతింపులమీద లగ్నమైవుంది.

గాంధీజీ కూడా రాజీ జయప్రదంగా కొనసాగాలని తహతహలాడుతున్నారు. దైవం తనకూ, జనాబ్ జిన్నాకు సంప్రతింపులు జయప్రదం కావడానికి బుద్ధిబలాన్ని ప్రసాదించవలసిందిగా ప్రార్థనలు సల్పవలసిందని దేశీయులందరిని కోరుతున్నారు.

అఖిలభారత ముస్లింలీగ్‌కార్యదర్శి లియాఖత్ అలీఖాన్ ఆగష్టు 9వ తేదిని ఢిల్లీలో జరిగిన బహిరంగసభకు యీ క్రింది విధంగా ఒక సందేశం పంపించారు:

"గాంధీ-జిన్నాల మధ్య జరగబోవు సంప్రతింపులవల్ల మనదేశంయొక్క రాజకీయ చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభం కావలసియున్నది. ప్రతి దేశభక్తుడు ప్రార్థన చేయాలి. హిందూ-ముస్లింలమధ్య గౌరవప్రదమైనట్టియు, స్నేహపూర్వకమైనట్టియు, ఒడంబడిక కుదరకపోతే, దేశానికి స్వాతంత్ర్యమూ లభించదు; ప్రపంచంలో శాంతి ఉండదు."

మొన్న 11వ తేదీని జనాబ్‌జిన్నా బొంబాయికి తిరిగి వచ్చినప్పుడు, దాదాపు 1 లక్షమంది హిందువులు-ముస్లింలు స్వాగతంఇచ్చి బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారంటే, ఐక్యతపట్ల ప్రజాసామాన్యం ఎంత గాఢమైన విశ్వాసాన్ని వెలిబుచ్చుతున్నారో ఊహించవచ్చు.

విదేశాలలోకూడా యీ ప్రజా సంరంభం యొక్క ప్రభావం ఎక్కువౌతోంది. ఇంగ్లండ్‌లో ఆగష్టు 9వ తేదీని చాలాచోట్ల ప్రదర్శనాలు, బహిరంగసభలు జరిగాయి. అమెరికన్ రాజకీయ, సామాజిక జీవితంలో ప్రసిద్ధికెక్కిన 110 మంది ప్రముఖులు, వెంటనే బ్రిటిష్ ప్రభుత్వం కాంగ్రెసునాయకులందరినీ విడుదలచేయవలసిందనికోరుతూ ఒక మెమొరాండంమీద సంతకాలుచేసి, బ్రిటిష్‌రాయబారి లార్డ్ హాలిఫాక్సుకు అందజేశారు.

ఈ విధంగా, యితర దేశాలలోను, మన దేశంలోను, ప్రతిష్ఠంభనను అంతంచేయడానికి ప్రజలు, వివిధ రాజకీయపార్టీలు, ముందుకొస్తుంటే, హిందూమహాసభ నాయకులు, కొందరు బెంగాల్ కాంగ్రెసువాదులు, కొందరు శిక్కునాయకులు, సర్ సి.పి. వంటి సంస్థానోద్యోగులు, ఇరేవంటి సామ్రాజ్యవాదగులాములు, శ్రీనివాసశాస్త్రివంటి మితవాద శిరోమణులు, స్వయంనిర్ణయసూత్రంపై గాంధీ-జిన్నాలమధ్య ఒడంబడిక జరగకూడదనీ, అలాజరిగితే దేశం ముక్కచెక్కలౌతుందనీ, ఆందోళన చేస్తున్నారు. రాజీ జయప్రదమైనా సామ్రాజ్యవాదుల ఆటలు యిక సాగవని ప్రజలు గ్రహించాలి. అప్పుడు ముస్లిముల అనుమానాలుమాయమై, 40 కోట్లమంది భారతీయులు (ముస్లింలీగ్‌తోసహా) జాతీయప్రభుత్వంకొరకు ఆందోళన చేస్తారు. ఈ ఆందోళనకు బ్రిటిష్ - అమెరికన్ ప్రజల ఒత్తిడి తోడైతే, సామ్రాజ్యవాదుల గజగజవణుకుతూ,క్రిందికి దిగవలసివస్తుంది. అట్టి శుభఘడియల కొరకు, దేశం ఎదురు చూస్తోంది.

★ యుద్ధసమీక్ష

పోలండు సామ్రాజ్యవాదుల కొత్తదురాగతం

— తాపీ మోహన్‌రావ్

"త్వరలోనే మనం టిల్‌సిట్, కోనిన్స్‌బర్గు నగరాల్లో ఉంటాము"అని ప్రఖ్యాత సోవియట్ రచయిత ఇల్యాఎహ్రెన్‌బర్గ్ రెడార్మీ సైనికులకు హుషారిచ్చారు. ఈరెండూ తూర్పు ప్రష్యాలోనివి. తూర్పుప్రష్యాకోసం యుద్ధం ప్రచండంగా సాగుతూంది. రెడార్మీ ఉప్పెనను అరికట్టడానికి జర్మన్లు సరికొత్తటాంకు, విమానదళాలను రంగంలోకి దింపుతున్నారు. నార్వే, ఇటలీ, జర్మనీలనుండి అదనపుసేనల్ని తెప్పించి, సరాసరి యుద్ధరంగానికి పంపుతున్నారు. జర్మన్ల ఎదురుదాడుల్ని తిప్పికొడ్తూ ముందుకుసాగిపోతూంది రెడ్‌ఆర్మీ.

ఇది ఇలా ఉండగా ఈ వారంలో రెడార్మీ సాన్డోమీర్ సరస్సుకు పడమర నైరుతిదిశగా కొత్తదండయాత్ర ప్రారంభించింది, 40 మైళ్ళ రంగంలో విజృంభించి 200 పట్టణాల్ని, పల్లెల్ని అప్పుడే వశపరచుకుంది.

బాల్టిక్‌రాష్ట్రాల్లో 30 జర్మన్ డివిజన్లు ఇరుక్కొన్నాయి, ఇచ్చటి కొత్తదండయాత్రనుచూస్తే వీటిని ముక్కచెక్కలుగచీల్చి, హతమార్చడం ప్రారంభమయిందన్నమాట.

దక్షిణాన సోవియట్‌సేనలు సెడ్లిక్‌నగరానికి వాయువ్యదిక్కుగా వార్సానగరంమీదికి దాడి ప్రారంభించాయి

ఇటలీలో ఫ్లారెన్సునగరం మిత్రసేనల వశమయింది.

ఫ్రాన్సులో అమెరికన్‌సేనలు అట్లాంటిక్ తీరానికి సుమారు 60 మైళ్ళ దూరంలో ఉన్న నాంటి అనే ముఖ్య రైల్వే కూడలిస్థానాన్ని పట్టుకున్నాయి. బ్రిటిష్-కెనడా సేనలు కాన్ నుంచిపాలిస్‌కువెళ్ళేరోడ్డువైపుకిపోతున్నాయి.

పోలెండు సామ్రాజ్యవాదుల కొత్త దురాగతం

అన్ని రంగాల్లోను శత్రువుపై దెబ్బకొడుతూ మిత్రమండలి ముందుకు పోతున్న ఈసమయంలో లండనులో తిష్ఠవేసుకొన్న పోలెండు సామ్రాజ్యవాదముఠా చేస్తున్నదేమిటి? రెడార్మీ పోలండులో ప్రవేశించి, అక్కడి జాతీయశక్తులకు అండగా నిలచి, పోలండు దాస్యవిముక్తిలో వారిని కూడా భాగస్వాములుగా తీసుకుంది. విముక్తి పొందిన పోలండుప్రదేశాల్లోని వ్యవహారాలను చాలవరకు పోలండు జాతీయ స్వాతంత్ర్య సంఘానికి వప్పగిస్తూంది. శాసనాధికారం కూడా ఈకమిటీకే సంక్రమించింది. 1935లో పిల్‌సుడ్స్కీనియంత ఏర్పరచిన రాజ్యాంగ విధానాన్ని ఈకమిటీ రద్దుచేసింది. 1921 నాటి ప్రజాస్వామ్య రాజ్యాంగవిధానాన్ని తిరిగి అమలుజరుపుతూంది. దీని ననుసరించే లుబ్లిన్‌లోను మరికొన్ని పట్టణాల్లోను మునిసిపల్ ఎన్నికలనుకూడా జరుపబోతూందట. ఈవిధంగా దేశభక్తియుత కార్యక్రమంతో పోలండు స్వాతంత్ర్యాభ్యుదయాలను చేకూర్చడానికి ఈసంఘం పూనుకొంది.

దీనితో లండను హోటళ్లలో విహరిస్తున్న పోలండ్ సామ్రాజ్యవాద ముఠాకు తంగాలు పుట్టింది. అంతవరకు విర్రవీగుసుకూర్చున్న చిన్నఈముఠాకాళ్ళ బేహానికి వచ్చింది. తమ అధికారాన్ని ఎలాగయినా నిలబెట్టుకోవాలనే దృష్టితో స్టాలిన్‌తోను, పోలండు జాతీయ స్వాతంత్ర్యసంఘ ప్రతినిధులతోను, [illegible] పులు ప్రారంభించింది. కరడుగట్టిన [illegible] విరోధకుడు సోస్న కౌస్కీని అధికార[illegible] లోంచి తొలగించవలసిందని సోవియట్ [illegible] కోరినా, అంతవరకు లక్ష్యంచేయలేదు. [illegible] నేడతనిని తొలగించింది! అంతటితో [illegible] యర్ తనబుట్టలో పడిపోతుందను[illegible] పావం! కాని, పోలండు అంతరంగిక [illegible] లనుపరిష్కరించాలంటే, ఈముఠా సంప్రదించవలసింది సోవియట్‌నే కాదు; పోలండు [illegible] శక్తులచేత ఎన్నుకోబడిన జాతీయస్వా[illegible] సంఘంతో వీరు సంప్రదింపులు జరపా[illegible] లచ్చమైన ప్రజాస్వామ్య సూత్రాల [illegible] రిస్తున్న ఈసంఘంతో కరడుగట్టిన [illegible] విరోధకముఠా ఒడంబడిక కుదుర్చుకోగ[illegible] 1935 రాజ్యాంగవిధానాన్ని రద్దుచేసి, 19[illegible] విధానాన్ని అమలు జరపాలనే విషయం[illegible] వీరిద్దరికి అప్పుడే చెడిసిందట. సంప్రదింపులు సాగిస్తున్న పోలండు కాందిశీక ప్రభుత్వ ప్రధాని తిరిగి లండను వచ్చేశాడు.

అంతేకాదు, సోవియట్‌తో పొత్తుకుదుర్చుకోవాలనే ఉద్దేశంకూడా ఈ ముఠాకులేదని స్పష్టమవుతూంది. వార్సా ప్రజలు జర్మనులపై తిరుగుబాటు ప్రారంభించారని [illegible] లోఅలంకరించవిన్నాం. ఈ తిరుగుబాటుదారులు రెడార్మీ నాయకత్వంతో సంబంధం కలిగి ఉన్నారనీ, రెడార్మీ వీళ్లకేలాంటి సహాయం చేయడంలేదనీ పోలిష్ సామ్రాజ్యవాదుల పత్రికలు, రేడియోలు విషప్రచారం ప్రారంభించాయి. దీని రహస్యం సోవియట్ అధికార వార్తాసంస్థ 'టాస్' బయటపెట్టింది. అసలీ తిరుగుబాటును రెచ్చగొట్టింది లండనులోని పోలండుముఠాయేనని 'టాస్' ప్రకటించింది. సోవియట్ యుద్ధవ్యూహానికి అనుగుణంగా ఈ తిరుగుబాటు నేర్పాటుచేయాలనే ఆలోచనే వారికి అక్కరలేకపోయిందని తేల్చింది. అందుకు బాధ్యతఅంతా లండనులోని ముఠాదేనని రుజువు చేసింది. పోలెండు సామ్రాజ్యవాద ముఠా గావించిన ఈ కొత్త దురాగతం స్పష్టపరుస్తున్నదేమిటి? డెయిలీవర్కర్ (బ్రిటిష్ కమ్యూనిస్టు పత్రిక)అన్నట్లు తిరుగుబాటు జయప్రదమయితే, "రెడార్మీ కాదు, మేమే వార్సాను చెరవిడిపించాము"అని, విఫలమయితే "రెడార్మీ పోలెండు దేశభక్తులను గొంతుకోసింది చూచారా" అనీ, ప్రచారం గావించడానికి ఈముఠాకు అవకాశం ఉంటుంది. ఈ కుతంత్రంతో వేలకొలది పోలండు దేశభక్తులను నాజీ పిశాచిమూకలకు బలిచేయడానికి ఈముఠా వెనుదీయలేదు. ఒకవైపు సోవియట్‌తో సంప్రదింపులంటూ, మరోవైపు ఇంకొక 'కాటిన్' నాటకం ఆడి, సోవియట్ మీద నీలాపనిందలు కురిపించడానికి సంకోచించలేదు. చరిత్ర నేర్పుతూన్న పాఠాలను చెవినిపెట్టించుకోక, తన "కుక్కతోక" బుద్ధిని ఏమీ వదలలేదు. పోలండుకుగాని, మిత్రమండలికిగాని దీనివల్ల మేలు కలుగగలదను కోవడం కల్ల.

ఈనాంబిల్లుకు రైతుప్రతినిధుల సవరణలు

ది 6-8-1944 న బెజవాడలో ఆర్. వి. రామారావుగారి (ప. గో. జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటరు) అధ్యక్షతను ఆంధ్రదేశ ఈనాం రైతులకమిటీ సమావేశం జరిగింది. తూర్పు పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరుజిల్లాల నుండి ప్రతినిధులు అరుదెంచారు. ఈనాం రైతుల కిరాయితీ హక్కును స్పష్టంగా ఏర్పరచుటకై మద్రాసుప్రభుత్వం ప్రవేశపెట్టనున్న యెస్టేట్సులాండు ఆక్టు సవరణలను దీర్ఘంగా చర్చించిన పిమ్మట ఈ క్రింది తీర్మానములు అంగీకరించబడెను.

1. బిల్లులోని సెక్షన్ 2, వివరణని ఈ క్రింది విధంగా సవరించాలి. "పేర్కొనబడిన ఒక గ్రామము, లేక ఖండ్రిక, లేక శివారు గ్రామము, ఈనాముగా ఇవ్వబడినట్లు చెప్పబడిన సందర్భములో, అట్లుఈనాముగా ఇచ్చుటకు సంబంధించిన విషయముగా నేర్పడు విస్తీర్ణము, ఈనాము రెవెన్యూరుమీద ఇవ్వబడిన, లేక సాముదాయక సౌకర్యముల నిమిత్తము, లేక ఆదేవిధములైన కార్యముల నిమిత్తము ప్రత్యేకపరచబడిన, లేక పోరంబోకుగా ప్రత్యేకించబడిన, కొన్నిభూములు, ఆగ్రామము, ఖండ్రిక లేక శివారు గ్రామములో చేరలేదను విషయముతో నిమిత్తము లేకుండా, ఒక ఎస్టేటుగా భావించబడవలెను.

2. బిల్లులోని సెక్షను 2, సబ్ క్లాసు 8.లో వున్న విషయం బదులు ఈ క్రింది విషయం చేర్చబడవలెను.

"సివిల్ ప్రొసీజరు కోడ్ లోగాని, లిమిటేషన్ ఆక్టులోగాని ఏమి వున్నప్పటికిన్ని వాటితో నిమిత్తం లేకుండా, ఈవరకే కోర్టులచే డిక్రీలు ఇవ్వబడి, ఖాయం కాబడిన విషయములలో, ప్రభుత్వంచే యివ్వబడే గడువులోగా రైతులు గనుక పిటీషను పెట్టుకున్నచో ఆవిషయములను కోర్టులు పునర్విచారించి ఈ ఆక్టు ప్రకారం ఫైసలా చేయవలెను.

3. ఈ సైసవరణలను అమలుజరుపుటకై ఎస్టేటులాండు ఆక్టు సెక్షను 3 (2) (డి) ని ఈ క్రింది విధంగా మార్చవలెనని ఈనవదారు కోరుచున్నారు :

"ఏ ఈనాము గ్రామము లేక ఖండ్రిక, లేక శివారు, బ్రిటిషు గవర్నమెంటువారిచే యివ్వబడిగాని, అట్లుయిచ్చింది ఖాయపరుపబడిగాని, లేక అంగీకరింపబడిగాని వున్నదో, అట్టి గ్రామము, లేక శివారు, లేక ఖండ్రిక, అట్లు యివ్వబడిన తరువాత యివ్వబడినవారి మధ్య లేక యివ్వబడిన మనిషి లేక మనుష్యుల తర్వాత వారసత్వరీత్యా వారిహక్కును పొందు మనుష్యులమధ్య విభాగములు కాబడివున్ననూ దానితో నిమిత్తం లేకుండా, అట్టి ఏ ఈనాము గ్రామము, లేక శివారు, లేక ఖండ్రిక అయినను చేరును."

ఈ సూచనలను రైతులందరూ బలపర్చి ఆగష్టు నెలాఖరులోగా రెవిన్యూడిపార్టుమెంటు సెక్రటరీకి తెలియజేయవలసినదిగా సందూరు ప్రసాదరావుగారు (కన్వీనరు) ఆరెకపూడి రామనాథంగారు హెచ్చరించిన పిమ్మట సభ ముగిసింది.

★

తిరువూరు తాలూకాలో

వర్షాధారాలు లేక—

కృష్ణాజిల్లా రైతుసంఘ సహాయకార్యదర్శి ఖాదిమసెస సుబ్బయ్యగారు యీక్రింది ప్రకటన చేస్తున్నారు:

కృష్ణాజిల్లాలో తిరువూరుతాలూకా సహజంగా ఆహారపదార్థాల్లో కొరత ప్రాంతం. బాగా పంటలు పండిన సంవత్సరంకూడా నైజామునుండి జొన్నలు వగైరా దిగుమతి అయ్యేవి. ఇప్పుడా దిగుమతులు నిషేధించబడ్డాయి. దీనికితోడు తాలూకా మాగాణి ప్రాంతంలో విస్సన్నపేట రైసుమిల్లుల నుండి గత ఎనిమిదిమాసాల్లో యితర తాలూకాలకు నెల 1360 టన్నుల బియ్యం చొప్పున ఎగుమతి అయ్యింది. ఇంకా 500 టన్నుల బియ్యముకు బెజవాడ గ్రెయిన్ మూవ్‌మెంటు ఆఫీసరుగారు ఎగుమతికిగాను పదరు మిల్లులకు పర్మిట్ యిచ్చారు. ఇదే సమయంలో గోరుచుట్టుపై రోకటిపోటు మాదిరి యీ సంవత్సరం వర్షాలు సరిగాలేకపోవుటచేత యింతవరకు చెరువులక్రింద సాగవ్వవలసిన 30 వేలయకరాలకు షుమారు 12000 ఎకరాలుమాత్రమే సాగయ్యింది. అడపా దడపా కురిసిన వర్షాధారంతో పోసిన నారుమళ్లుకూడా ఎండిపోతున్నవి. ఒకవేళ యిప్పుడు వర్షాలు కురిసి చెరువులక్రింద మాగాణి సాగయినప్పటికీ, చెరువు లోతట్టులలో వర్జీనియా పొగాకు నాటుటకు నవంబరులోనే చెరువుల్లోని నీటిని ఖాళీచేస్తారు భూఖామందులు. ఈ స్వల్పవ్యవధిలో యీ సంవత్సరం మాగాణిపంట లెంతవరకు ఫలిస్తాయో ఆలోచించండి.

ఇక తాలూకాలోని మెట్టపంటల స్థితి చూద్దాం. సకాలంలో వర్షాలు లేనందువల్ల పజ్జ, మొక్కజొన్న, నువ్వు, కొమ్ము పెసర వగయిరా పునాసపంటలు వెయ్యనేలేదు. కొత్త, పాత పంటలమధ్య పునాసధాన్యం కొన్ని గ్రామాల ప్రజల నాదుకొనేది. కాని యిప్పుడట్టి అవకాశంలేనందున షుమారు సగం జనాభాకు రెండుమూపాల వంటలేకుండా పోతూంది. చెరువుల పూట ఆధారంగావున్న బావులలో వర్షాలులేనందున మంచినీరుకూడా లేకుండా పోయింది. మేత లేక గొడ్లు చావటం, మజ్జిగలేక మనుష్యులు రక్తవిరోచనాలతో బాధపడటం కూడా అక్కడక్కడ జరుగుతోంది. తిరువూరులో మంచినీళ్ళు కొనుక్కోటంకూడా జరుగుతోంది.

ఇక, తాలూకాలో ఆహారపదార్థాల పరిస్థితి చూద్దాం. బెజవాడ-తిరువూరురోడ్డుకు తూర్పు భాగమైన డొ ట్రా యి. పు ట్రా లు ప్రాంతంలో పండినధాన్యాన్ని సమీపంలో మిల్లులు లేనందువల్ల, విస్సన్నపేటలోవున్న రెండు మిల్లులకు రైతులు అమ్ముతారు. ఇలా కొని నిల్వచేసిన మిల్లులస్టాకులను 23-7-44 తేదీన లెక్కతీయగా, బియ్యంగా ఎగుమతి చేసినదిపోను 5462 బస్తాల ధాన్యం నిల్వ వున్నది. పై నుదహరించిన రెండుఫిర్కాల లోను మొఖాసాదార్లవద్దమాత్రం 5001 బస్తాల ధాన్యం నిల్వవుంది. మొత్తం తాలూకాలో వున్న నిల్వధాన్యం 20,492 బస్తాలు మాత్రమే. ఈ ధాన్యం ఎగుమతి చేయకుండా అచ్చటి ప్రజలకే వినియోగిస్తే, తాలూకాలో నున్న 1,03,457 జనసంఖ్యకు ఎంతకాలం వరకు సరిపోతుందో ఆలోచించండి.

వెంటనే నూజివీడు, గుడివాడ తాలూకాల ఎగుమతికిగాను విస్సన్నపేట మిల్లులకు 500 టన్నుల బియ్యానికి యిచ్చిన పర్మిటును రద్దు చేయాలని కలక్టరును కోరుతున్నాను.

నూజివీడు తాలూకా కవసరమైనధాన్యాన్ని సరిహద్దునున్న గుడివాడ, గన్నవరం డెల్టా తాలూకాలనుంచి ఎగుమతి చేయాలి.

తాలూకాలో కరువు పరిస్థితులేర్పడకుండా ముందే తగు జాగ్రత్తతీసికొని, డెల్టాప్రాంతాల నుంచి ఆహార పదార్థాలను దిగుమతిచేసి, ప్రజలను యీ సంక్షోభాన్నుండి కాపాడాలి.

జాతి వికాసానికి చేయూతనిచ్చిన కవీంద్రుడు

రవీంద్రుని వర్ధంత్యుత్సవాలు

లోకమాన్యుని వర్ధంతితో ప్రారంభమయింది జాతీయైక్యతావారం - విశ్వకవి వర్ధంతితో ముగిసింది. దేశస్వాతంత్ర్యంకోసం సర్వస్వాన్నర్పించినయోధుడులోకమాన్యుడు. సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని, మానవజాతి కళ్యాణాన్నికోరి, పరుబలాన్నెదిరిస్తూ కలం సాగించిన గురుదేవు టాగూరు మహాకవి. ఎంత శోభ ఈ జాతీయైక్యతావార మహోత్సవాలకు !

గుడివాడలో జాతీయైక్యతావారం ముగింపు సందర్భంలో 1000 మందితో జరిగిన బ్రహ్మాండమైన ఊరేగింపును 'టాగూరుప్రభ' అలంకరించింది. "ఐక్యకవికిజై" "హిందూ ముస్లిం ఏక్‌హో" అను నినాదాలు మిన్నుముట్టాయి. జాతీయైక్యతకు, దేశస్వాతంత్ర్యానికి రవీంద్రుడు ఎలా కృషిచేశాడో వివరించి, ఆకృషిని ఆదర్శంగా తీసుకోవాలని ఉపన్యాసకులు ఉద్బోధించారు.

గూడూరు (నెల్లూరు జిల్లా) లో టాగూరు వర్ధంతిసభ శివకందు ఓబయ దార్పద్‌గారి అధ్యక్షత జరిగింది తేలప్రోలు (కృష్ణా)లో డాక్టరు ముస్తఫా సాహెబ్‌గారు అధ్యక్షత వహించి వర్ధంతి సభను జరిపారు. రవీంద్రుడు నిజంగా జాతి, మత విభేదాలకు అతీతుడు, అతని స్మృతి అందరికీ పూజ్యము.

బెజవాడలో 7 వ తేదీని 300 మంది టాగూరుకు జోహారులర్పింప సమావేశమయ్యారు. విశ్వకవి మనలో లేడే అన్న ఆవేదన గీతంతో సభ ప్రారంభమయింది. 'నాట్యాచార్య' విమలేందుబోసుగారు 'గీతాంజలి' నుండి కొన్ని గీతాలను మనోహరంగా పాడిన తరువాత, విశ్వనాధ సత్యనారాయణగారు రవీంద్రుని రచనలను గురించి ఫవిమర్శకంగా మాట్లాడారు. తెరవెనుక సంగీతం ఉంచి, రంగంమీద మూగ అభినయం జరిపించి, సంగీతలయ, వర్ణసమన్వయం కుదిర్చి,నాటకకళను అత్యున్నతస్థాయికి తీసుకువెళ్ళి, అన్ని ప్రాంతాలకు రవీంద్రుడెలా ఆదర్శంచూపాడో పాటిబండ మాధవశర్మ (ఉదయభారతి గురుకుల్ ప్రిన్సిపాల్)గారు వివరించారు, కవితిలక కాంచనపల్లికనకాంబగారు రవీంద్రుని స్తుతిస్తూ రాసిపంపిన పద్యాలు చదువబడ్డాయి,

రవీంద్రుని జీవితంనుండి ఉజ్వలనంతేశాన్నెత్తి చూపుతూ, ఉత్తేజకరంగా శ్రీ మల్లవరపు విశ్వేశ్వరరావుగారు రాసిన గీతంతో సభ ముగిసింది.

"పాశ్చాత్యులు రవీంద్రునిప్రతిభను తూర్పుదిశనుండి ఒక దండయాత్రగ భావిస్తా" రవి

జనయుగగాయక
స్వతంత్రగాయక
రవీంద్రనాథా - వందనము
కవీంద్రచంద్రా వందనము

విద్రితభారత పీడనమూసిన
మదుభితముగ మేల్కొల్పితివి
అభ్యుదయాలయ శిఖరాగ్రమ్ముగ
అరుణపతాకము విప్పితివి.
జాతిమతమ్ముల కులవర్గమ్ముల
విద్వేషమ్ముల దూరితివి
భూతలమందున సర్వసమత్వ
స్థాపనమే ఎద కోరితివి ॥జన॥
దేశదేశముల ఖండఖండముల
నూతనాశయము పంచితివి
దేశమేని భయభీతులెరుంగని
చేతన మాలో నించితివి ॥జన॥
పసుబల ధనబల పరపాలనముల
కవిబలమున నెదిరించితివి
పతితజనావళి హృదయతంత్రికల
కరుణశ్రుతి మ్రోగించితివి ॥జన॥
సుందరకవితా స్యందనమందున
సత్యసారధివి లేచితివి
జీవితయాత్రా భావిరథమున
ఆశాజ్యోతిని చూపితివి ॥జన॥

— మల్లవరపు విశ్వేశ్వరరావు

రాజమండ్రిలో జరిగిన వర్ధంతి సభకు అధ్యక్షత వహించిన మహావిద్వాని శ్రీ కాశీభట్ల కొండయ్యగారు ఉపన్యసించారు. అదివి బాపిరాజుగారు "టాగూరుకవి మాత్రమేకాదు, సంఘసంస్కర్త" అనిచెప్పారు. శ్రీ నండూరి బంగారయ్యగారు, కామ్రేడ్ మహీధర జగన్మోహనరావు రవీంద్రుని సందేశాన్ని వివరించారు. రాత్రి "త్యాగం" అను రవీంద్రుడు రాసిన నాటకం వేశారు.

నిడదవోలులో ప్రసిద్ధ దేశభక్తులు శ్రీతల్లాప్రగడ ప్రకాశరాయుడుగారి అధ్యక్షతను సభ జరిగింది. రవీంద్రుని జన్మస్థానం బెంగాలును కరువుకాటకాలనుండి కాపాడడానికి అందరూ పూనుకోవాలని శ్రీ మారేసు నరసింహ్వారావుగారు ఉపన్యసించారు. శాంతినికేతనంలో విద్యావిధానాన్ని శ్రీ కస్తూరి సూర్యప్రకాశరావు గారు ఉదహరించారు.

గుంటూరులో వివిధ మహిళాసంస్థలకలిసి వర్ధంతి జరిపాయి.

బందరులో లాయర్లు, ప్రొఫెసర్లు,డాక్టర్లు, అంతాకలిసి వర్ధంతి జరిపారు.

విజయనగరం, ఇందుకూరిపేట, అనకాపల్లి, పాలకొల్లు, తేలప్రోలు, బాపట్ల, వెలగోడు, మదనపల్లి, యల్లయపాలెం (నెల్లూరు) మొదలైన ప్రదేశాల్లో వర్ధంతిసభలు జరిగాయి.

ప్రజలశాంతి, సౌఖ్యాభివృద్ధులకోసం కలం సాగించేకవి చిరస్థాయిగ నిలిచి ఉంటాడని మరోసారి రుజువయింది

Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada.

END OF ISSUE